అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :66 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 29 -అక్టోంబర్- 2025

## మొంథా తుపాను... కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ఆదేశాలు


2

- దక్షిణ మధ్య, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలతో అశ్వినీ వైష్ణవ్ వీడియో కాన్ఫరెన్స్
- తెలుగు రాష్ట్రాలు, ఒడిశాలో డివిజనల్ వార్ రూమ్‌ల ఏర్పాటుకు ఆదేశం
- విజయవాడ, విశాఖ, గుంటూరు డివిజన్లలో సిబ్బందిని సిద్ధం చేయాలని సూచన

## గాజాలో శాంతి పరిరక్షణకు పాకిస్థాన్ సైన్యం

ఇజ్రాయెల్-హమాస్ ఒప్పందంలో భాగంగా దళాల మోహరింపు

పాక్ ఆర్మీ చీఫ్, మొసాద్, సీఐఏ అధికారుల రహస్య భేటీ



పశ్చిమాసియా రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంలో భాగంగా గాజాలో శాంతి పరిరక్షణకు పాకిస్థాన్ తమ సైన్యాన్ని మోహరించడానికి సిద్ధమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వంతో ఈ శాంతి ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దళాల్లో పాక్ సైనికులు కూడా పాలుపంచుకోనున్నారు. ఈ నిర్ణయం వెనుక ఓ రహస్య సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. ఇటీవలే ఈజిప్టులో పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిం మునీర్, ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్, అమెరికాకు చెందిన సీఐఏ ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఈ చర్చల అనంతరమే పాక్ దళాల మోహరింపుపై తుది నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. త్వరలోనే ఇస్లామాబాద్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ ఒప్పందం ప్రకారం, పాకిస్థాన్ దాదాపు 20,000 మంది సైనికులను గాజాకు పంపనుంది. ఈ దళాలు గాజాలో అంతర్గత భద్రతను పర్యవేక్షించడం, మానవతా సాయం అందించడం, పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి బాధ్యతలు చేపడతాయి. అన్నింటికంటే ముఖ్యంగా, హమాస్‌ను నిరాయుధీకరణ చేయడంలోనూ, సరిహద్దు భద్రతను పటిష్టం చేయడంలోనూ మిగతా..2లో

## మోదీ- నీతీశ్ ప్రభుత్వం బిహార్ యువత ఆకాంక్షల గొంతు నొక్కేసింది

- రాష్ట్రంలో మార్పునకు సమయం ఆసన్నమైందన్న రాహుల్ గాంధీ
- ప్రతీ అభివృద్ధి సూచికల్లోనూ వెనక్కునెట్టి రాష్ట్రాన్ని అగాథంలోకి నెట్టారని విమర్శించారు.
- న్యాయం కోసం మహాగర్?బంధన్ సంకల్పానికి తిరిగి మద్దతు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది."



ఢిల్లి : మోదీ- నీతీశ్? ప్రభుత్వం బిహార్? యువత ఆకాంక్షల గొంతు నొక్కేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం ఆరోపించారు. ప్రతీ అభివృద్ధి సూచికల్లోనూ వెనక్కునెట్టి రాష్ట్రాన్ని అగాథంలోకి నెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పునకు సమయం ఆసన్నమైందన్న ఆయన, న్యాయం కోసం మహాగర్?బంధన్?ను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇటీవల బిహార్ యువతతో మాట్లాడిన వీడియోను జతచేస్తూ రాహుల్? గాంధీ ఎక్స్?లో పోస్ట్ చేశారు. "కొన్ని రోజుల క్రితం బిహార్? యువతతో విద్య, వైద్యం, ఉపాధి సహా ప్రతి అంశంపై ఆసక్తికరమైన చర్చ జరిగింది. అన్ని అంశాల్లో దయనీయమైన పరిస్థితికి బీజేపీ- జేడీయూ నేతృత్వంలోని మిగతా..2లో

## సొంత జిల్లాకు సీఎం తీరని అన్యాయం చేస్తున్నారు: కవిత


2

- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను సుప్రీంకోర్టు సస్పెన్షన్‌లో పెట్టినా..
- రివ్యూ పిటిషన్ వేయకపోవటం దారుణమని కవిత పేర్కొన్నారు.
- సీడ్ల్యూసీ ప్రాజెక్టుల పర్మిషన్ ఆపేసి లిస్ట్ లోంచి తీసేసింది.. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవటం లేదన్నారు.

## ఏం చేయబోతున్నామో డిసెంబర్ 9వ చెప్తా: CM రేవంత్

హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలో సినీ కార్మికులు అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సినీ కార్మికుల ఆత్మబంధువు డా.ప్రభాకర్ రెడ్డి అని గుర్తుచేశారు. డా.ప్రభాకర్‌రెడ్డి చిత్రపురిలో తన సొంత భూమిని సినీ కార్మికుల కోసం ఇచ్చారని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి లాంటి ఎంతోమంది నాయకులు చిత్రపరిశ్రమను చెన్నై నుంచి హైదరాబాద్‌కు తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు.

### నగరాన్ని తాకిన మొంథా ఎఫెక్ట్.. హైదరాబాద్‌లో భారీ వర్షాలు

'హాలీవుడ్‌ను ఇక్కడికి తీసుకువచ్చే బాధ్యత నాది. చిన్న సినిమాలను తక్కువచేసి చూసే ప్రసక్తే లేదు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుమీద.. గద్దర్ ఫిల్మ్ అవార్డ్‌ను ప్రకటించి చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తున్నాం. సినీ కార్మికుల శ్రమ నాకు తెలుసు.



అధికారంతో నాకళ్లు మూసుకుపోలేదు.. కార్మికుల కష్టాలు నాకు తెలుసు. ఆస్కార్ స్థాయికి తెలుగు పరిశ్రమ వెళ్లింది అంటే కారణం కార్మికులే' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### రేవంత్ రెడ్డిని ప్రజలు క్షమించరు : కవిత

సినీ కార్మికుల సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. మిగతా..2లో

## రైతులకు గుడ్ న్యూస్.. ఎరువులపై కిషన్‌రెడ్డి కీలక ప్రకటన


2

- తెలంగాణలో రైతుల అవసరాలకు అనుగుణంగా సరిపోయే యూరియాను కేంద్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.
- వివిధ రాష్ట్రాల్లోని ఎరువుల తయారీ కంపెనీల నుంచి ఎరువులను సేకరించడంతోపాటుగా..
- విదేశాల నుంచి పెద్దఎత్తున దిగుమతి చేసుకోవడం ద్వారా..
- దేశంలో యూరియా కొరత తగ్గించేందుకు కేంద్రం చొరవ తీసుకుందని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.

## హైదరాబాద్‌లో కబ్జా నుంచి 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

ప్రజావాణిలో ఫిర్యాదుల ఆధారంగా ఆక్రమణల తొలగింపు

సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన

హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో

1.27 ఎకరాల పార్కును కాపాడిన హైడ్రా

చందానగర్ సర్కిల్ పరిధిలో 700 గజాల స్థలానికి ఫెన్సింగ్



హైదరాబాద్ నగరంలో హైడ్రా పలు ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించింది. ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల మేరకు, సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలిన అనంతరం హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలం, మిగతా..2లో

## ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న మొంథా తీవ్ర తుఫాను

కోస్తా జిల్లాల జాతీయ రహదారులపై భారీ వాహనాలు బంద్

రాత్రికి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం

తుపానుపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష

ప్రభావిత ప్రాంతాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు

కోస్తాంధ్ర, తెలంగాణ, రాయలసీమలో అత్యంత భారీ వర్షాల హెచ్చరిక



బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. విపత్తు నివారణ చర్యల్లో భాగంగా కోస్తా జిల్లాల జాతీయ రహదారులపై మంగళవారం రాత్రి 7 గంటల నుంచి భారీ వాహనాల మిగతా..2లో

## మాజీ మంత్రి హరీశ్ రావు ఇంట విషాదం


2

- ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి
- సంతాపం ప్రకటించిన ఏపీ మంత్రి నారా లోకేశ్
- సత్యనారాయణ మృతి బాధాకరమన్న లోకేశ్
- ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన
- హరీశ్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హరీశ్ రావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మా కేబినెట్‌ను దండుపాళ్యం బ్యాచ్ అంటే దంచికొడతాం: సీతక్క

బైపోల్ ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గంలోని బోరబండ డివిజన్ లో నవీన్ యాదవ్ కు మద్దతుగా సీతక్క విస్తృతంగా పర్యటించారు.

నవీన్ యాదవ్‌ను పదే పదే రౌడీ షీటర్ అని బీఆర్ఎస్ వాళ్లు అనడం కరెక్ట్ కాదని అన్నారు.

జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ నేతలు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

హైదరాబాద్, అక్టోబర్ 28: జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ పక్కా లోకల్ వ్యక్తి అని.. ఆయన



గెలుపును ఎవరూ ఆపలేరని మంత్రి సీతక్క ధీమా వ్యక్తం చేశారు. బైపోల్ ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గంలోని బోరబండ డివిజన్ లో నవీన్ యాదవ్ కు మద్దతుగా సీతక్క విస్తృతంగా పర్యటించారు. నవీన్ యాదవ్(%చీుజవవఅ ్ఖుుజ%)ను పదే పదే రౌడీ షీటర్ అని బీఆర్ఎస్ వాళ్లు అనడం కరెక్ట్ కాదని అన్నారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ నేతలు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో.. రెండేళ్లలో తామేం చేశామో ప్రజలకు అంతా తెలుసని అన్నారు. మరోసారి మా కేబినెట్‌ను దండుపాళ్యం బ్యాచ్ అంటే ఊరుకునే ప్రసక్తే లేదని.. దంచికొడతామని సీతక్క స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. జూబ్లీహిల్స్? ఉపఎన్నిక ప్రచారంలో అధికార కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. అన్ని డివిజన్ లలో ప్రచారాన్ని ముమ్మరం చేసింది. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రతి డివిజన్‌లలో ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా ఇప్పటికే మంత్రులు ప్రచారంలో నిర్వహిస్తుండగా.. తాజాగా మంత్రులకు డివిజన్ల వారీగా బాధ్యతలు అప్పగించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్?యాదవ్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం మొదలుపెట్టారు. పాదయాత్రలు, ఇంటింటి ప్రచారాలు చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి పనులు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు తిప్పికొడుతూ తమ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను వివరించనున్నారు.

## తరుముకొస్తున్న 'మొంథా' తీవ్ర తుపాను..

- ★ పవన్ కల్యాణ్ తో కలిసి సీఎం చంద్రబాబు సమీక్ష
- ★ ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణకు అధికారులకు ఆదేశాలు
- ★ నేటి అర్ధరాత్రి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం
- ★ డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచన
- ★ ఇప్పటికే 43 వేల హెక్టార్లలో పంట నీట మునిగినట్టు అంచనా
- ★ రహదారులకు అడ్డంకులు లేకుండా చూడాలని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం



అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తీవ్ర తుపాను కోస్తాంధ్ర తీరంవైపు దూసుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. తుపాను ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులను, అధికారులను ఆదేశించారు. మిగతా..2లో

అక్షర విజేత

బుధతవారం- 29 -అక్టొంబర్- 2025

మొదటి పేజి తరువాయి

## గాజాలో శాంతి పరిరక్షణకు పాకిస్థాన్ సైన్యం

ఈ సైన్యం కీలక పాత్ర పోషించనుంది. ఈ సైనిక మోహరింపునకు ప్రతిఫలంగా పాకిస్థాన్‌కు అమెరికా, ఇజ్రాయెల్ నుంచి భారీ ఆర్థిక ప్రోత్సాహకాలు అందనున్నాయని తెలుస్తోంది. పాక్ దళాలు ఇజ్రాయెల్, గాజాలోని ఇతర మిలిటెంట్ గ్రూపుల మధ్య బఫర్ ఫోర్స్‌గా పనిచేస్తాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ పరిణామం సున్నితమైనదే అయినా, వ్యూహాత్మకంగా ప్రయోజనకరమని ఇజ్రాయెల్ మీడియా విశ్లేషిస్తోంది. కాగా, ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యకలాపాలకు అత్యధికంగా సైన్యాన్ని పంపే దేశాల్లో పాకిస్థాన్ ఒకటిగా ఉంది. ఇప్పటికే ఆఫ్రికా, ఆసియా ఖండాల్లో ఐరాస మిషన్ల కింద 2 లక్షల మందికి పైగా పాక్ సైనికులు సేవలు అందించారు.

## మాజీ మంత్రి హరీశ్ రావు ఇంట విషాదం

ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ, "తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారాయణ గారి మృతి బాధాకరం. వారికి అశ్రు నివాళులు అర్పిస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. హరీశ్ రావు కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ కష్టకాలంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## మోదీ- నీతీశ్ ప్రభుత్వం బిహార్?
## యువత ఆకాంక్షల గొంతు నొక్కేసింది

ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది. గత 20ఏళ్లుగా మోదీ-నీతీశ్? ప్రభుత్వం తమ ఆకాంక్షలను ఎలా అణచివేసిందో, రాష్ట్రాన్ని ఎలా అగాధంలోకి నెట్టిందో బిహార్ యువతకు బాగా తెలుసు. విద్యా రంగంలో 9 నుంచి 10 తరగతుల్లో డ్రాపౌట్ రేటు పరంగా బిహార్ 29 రాష్ట్రాల్లో 27వ స్థానంలో ఉంది. 11, 12 తరగతుల్లో నమోదు రేటులో 29 రాష్ట్రాల్లో 28వ స్థానంలో ఉంది. మహిళా అక్షరాస్యతలో 29 రాష్ట్రాల్లో 28వ స్థానంలో ఉంది. ఉద్యోగ, సేవా రంగంలో ఉపాధి పరంగా బిహార్ 21వ స్థానంలో ఉంది. పరిశ్రమలు, తయారీ రంగంలో 23వ స్థానంలో ఉంది. శిశు మరణాల రేటు, భీమా పథకాల ద్వారా ఆరోగ్య కవరేజీలో బిహార్ 29 రాష్ట్రాల్లో 27వ స్థానంలో ఉంది. గృహాల్లో మరుగుదొడ్లు అందుబాటులో ఉన్న రాష్ట్రాల జాబితాలో 29వ స్థానంలో ఉంది. మానవాభివృద్ధి సూచిక పరంగా బిహార్ 27వ స్థానంలో ఉంది. ఇక తలసరి ఆదాయం పరంగా 25వ స్థానంలో ఉంది. ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు. 'డబుల్ ఇంజిన్' సర్కార్? బిహార్‌ను పురోగతి నుంచి ఎంత వెనక్కి లాగుతుందో చూపించే అద్దం లాంటింది.

### రాహుల్? గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

"నేను కలిసిన బిహారీ యువకులు అందరూ చాలా ప్రతిభావంతులు, ఇంకా తెలివైనవారు. వారి సామర్థ్యం, కృషితో ఎక్కడైనా రాణించగలరు. కానీ ప్రభుత్వం వారికి అవకాశాలకు బదులుగా నిరుద్యోగం, నిరాశను కల్పించింది. ఇప్పుడు మార్పు కోసం, బిహార్ గౌరవాన్ని తిరిగి రగిలించడానికి సమయం ఆసన్నమైంది. న్యాయం కోసం మహాగఠ్?బంధన్ సంకల్పానికి తిరిగి మద్దతు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది." అని రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో చదువుతున్న బిహార్ విద్యార్థులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడారు. చదువుల కోసం రాష్ట్రం నుంచి ఎందుకు బయటకు వెళ్లాల్సి వచ్చింది అని ప్రశ్నించగా, అక్కడి యువత రాష్ట్రంలోని విద్యా సంస్థల పరిస్థితిని రాహుల్?కు వివరించారు. ముఖ్యంగా బిహారీ అనే పదాన్ని ఇక్కడి విశ్వవిద్యాలయాల్లో దూషణకు, దుర్వినియోగానికి ఉపయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు 243 మంది సభ్యులు కలిగిన బిహార్ అసెంబ్లీకి ఇప్పటికే ఎన్నికల నోటిఫికేషన్? విడుదలైంది. నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా, ఫలితాలు నవంబర్ 14న వెల్లడికానున్నాయి.

## మొంథా తుపాను... కేంద్ర
## మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ఆదేశాలు

ఢిల్లీ : 'మొంథా' తీవ్ర తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో భారత రైల్వే శాఖ అప్రమత్తమైంది. తక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా తెలుగు రాష్ట్రాలు, ఒడిశాలో డివిజనల్ వార్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలైన దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైల్వే శాఖ సర్వసన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేకించి విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం డివిజన్ల పరిధిలో అవసరమైన యంత్రాలు, సామగ్రితో పాటు సిబ్బందిని తక్షణమే అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. తుపాను వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి తీసుకుంటున్న చర్యలపై అధికారుల నుంచి నివేదిక కోరారు. తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. తుపాను కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని కూడా ఆయన పేర్కొన్నారు.

### సొంత జిల్లాకు సీఎం తీరని అన్యాయం చేస్తున్నారు: కవిత

జడ్చర్ల, అక్టోబర్ 28: జడ్చర్ల, అక్టోబర్ 28: సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన రిజర్వాయర్‌ను సందర్శించి మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చారిత్రక అన్యాయం చేస్తున్నారని.. జిల్లా ప్రజలు ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని క్షమించరని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టలను సుప్రీంకోర్టు సస్పెన్షన్‌లో పెట్టినా.. రివ్యూ పిటిషన్ వేయకపోవటం దారుణమని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ ప్రాజెక్టల పర్మిషన్ ఆపేసి లిస్ట్ లోంచి తీసేసిందని.. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవటం లేదన్నారు. వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఇవాళ మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. కృష్ణానది, మహబూబ్ నగర్ జిల్లాకు నీరిచ్చే వరప్రదాయని అని కొనియాడారు. అలాంటి కృష్ణానదిలో తెలంగాణ సిద్ధించిన తర్వాత పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేసుకోవటం జరిగిందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా సరే ప్రాజెక్ట్ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు. ఉదండాపూర్, కరివెనలో ఒక తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్లపూర్ నుంచి ఎదెల వరకు వచ్చే టన్నెల్ పనులను చేయటం లేదన్నారు. ఒక పక్క ఉన్న నీళ్లను వాడుకోవటం లేదని.. మరో పక్క ఆల్మట్టి ఎత్తు పెంచితే మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. తక్షణమే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.


## ఏం చేయబోతున్నామో డిసెంబర్ 9వ చెప్తా: CM లవంత్

కార్మిక సంఘాల అసోసియేషన్ కోసం భవన్ నిర్మాణానికి ఆర్థిక సాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఫ్యూచర్ సిటీలో సినీ ఫైటర్స్‌కు ట్రైనింగ్ స్థలం కేటాయిస్తామని కీలక ప్రకటన చేశారు. నవంబర్ చివరి వారంలో సినీ కార్మికులతో మాట్లాడుతాం.. సినీ కార్మికుల కోసం ఏం చేస్తామో డిసెంబర్ 9వ తేదీన ప్రకటిస్తామని అన్నారు. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి ఇతర ఇండస్ట్రీలు నేర్చుకునేలా తయారు చేస్తా అని తెలిపారు.

## హైదరాబాద్‌లో కబ్జా నుంచి
## 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

కర్మన్‌ఘాట్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కును కబ్జా చేశారంటూ స్థానిక అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. లే అవుట్‌లో పార్కు స్థలంగా చూపించి, ఆ తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారిణ జరిపి ఆక్రమణలను తొలగించారు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఆక్రమణకు గురికాకుండా కాపాడినట్లు తెలియజేస్తూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. అదేవిధంగా, శేరిలింగంపల్లి జోన్, చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్ నగర్ పేరుతో 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ లే అవుట్ వేసింది. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాల కోసం కేటాయించారు. పేద ప్రజల కోసం ఉద్దేశించిన లే అవుట్‌లో కొందరు బడాబాబులు ఆక్రమణలకు పాల్పడ్డారు. ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాన్ని ప్లాటుగా మార్చారు. ఈ ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

## నగరాన్ని తాకిన మొంథా ఎఫెక్ట్.. హైదరాబాద్‌లో భారీ వర్షాలు



మొంథా తుఫాను మరో గంటలో కాకినాడ తీరాన్ని తాకనుంది. ఇప్పటికే ఏపీలోని అన్ని జిల్లాలపై తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంది. అనేకచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవడంతోపాటు.. 100కి.మీ.ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి. కాగా మొంథా తుఫాను ఎఫెక్ట్ హైదరాబాద్ నగరాన్ని తాకింది. ఫలితంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఉరుములు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. కుత్బుల్లాపూర్, గాజులరామారం, కూకట్‌పల్లి, మియాపూర్, నిజాంపేట్, అల్వాల్, కాప్రా వంటిచోట్ల ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. కాకినాడ పోర్టుకు 10వ ప్రమాద హెచ్చరిక.. అసలేంటీ ఈ హెచ్చరికలు? ఎన్నిరకాలు? మొంథా తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ. తెలంగాణలోని రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, నాగర్‌కర్నూల్, నల్గొండ, మహబూబ్‌నగర్, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి - కొత్తగూడెంలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

# సమస్యలు పరిష్కారం కావాలి - కొత్త ఇబ్బందులు రావద్దు

మొదటి పేజి తరువాయి

జిల్లాల పునర్వ్యవస్థీకరణపై చంద్రబాబు జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రివర్గ ఉపసంఘంతో సీఎం చంద్రబాబు సమీక్ష - ప్రజల అవసరాలు, పాలనా సౌలభ్యం అజెండాగా చర్చ అమరావతి : రాష్ట్రంలో చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణతో ప్రజల ఆకాంక్షలు నెరవేరి, పరిపాలనా సౌలభ్యం కలగాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కొత్త జిల్లాల ఏర్పాటుతో తలెత్తిన సమస్యలు పరిష్కారం కావాలని, అదే సమయంలో కొత్త ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని దిశానిర్దేశం చేశారు. త్వరలో మరో సమావేశం నిర్వహించి మరింత లోతుగా అధ్యయనం చేయాలని మంత్రి వర్గ ఉపసంఘానికి సూచించారు. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ఈ ఏడాది జూలై 22న ఏడుగురు సభ్యులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనిపై సచివాలంయలో నిర్వహించిన సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు ఉప



సంఘంలోని మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రాథమిక నివేదిక సిద్ధం చేశామని మంత్రులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజన: గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జరిగిన కొత్త జిల్లాల ఏర్పాటును సరిదిద్దేలా జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపైనా, కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపైనా సీఎం చర్చించారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం ప్రాంతీయ విభేదాలకు కారణమైందని, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని సీఎం చంద్రబాబు విమర్శించారు. భవిష్యత్‌లో చేపట్టే నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరగాలని నిర్దేశించారు. రెవెన్యూ డివిజన్ల పునర్వ్యవస్థీకరణను ప్రత్యేకంగా చేపట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. పోలవరం పూర్తయిన తర్వాత ముంపు మండలాల ప్రజలు ఏ రెవెన్యూ వార్డు, ఏ నియోజకవర్గంలో ఉంటారనే దానిపైనా అధ్యయనం చేసి దానికి అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ జరపాలని సూచించారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు ఆ ప్రాంత చిరకాల వాంఛ అని సీఎం ప్రస్తావించారు. తమ పరిశీలనకు వచ్చిన అంశాలను, ఆయా వర్గాల అభిప్రాయాలను మంత్రులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంగళవారం జరిగిన తొలి సమావేశంలో పలు అంశాలు చర్చించిన సీఎం ప్రతిపాదనలపై తదుపరి చర్చలకు మరోసారి సమావేశం అవుదామని తెలిపారు.

# ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న మొంథా తీవ్ర తుఫాను

మొదటి పేజి తరువాయి



రాకపోకలను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. తుపాను దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ) సూచించింది. మంగళవారం మధ్యాహ్నం నాటికి ఈ తుపాను గడిచిన ఆరు గంటల్లో గంటకు 10 కిలోమీటర్ల వేగంతో కదిలింది. ప్రస్తుతం మచిలీపట్నానికి 110 కిలోమీటర్లు, కాకినాడకు 190 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 280 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది మంగళవారం రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటకు 90-100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, గరిష్ఠంగా 110 కిలోమీటర్ల వేగానికి చేరుకోవచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్‌టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రంలో తుపాను ప్రభావంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అనిత, నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తుపాను తీరానికి సమీపిస్తుండటంతో దాని ప్రభావం ఇప్పటికే కోస్తా జిల్లాలపై మొదలైందని అధికారులు సీఎంకు వివరించారు. కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తీర ప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత అధికంగా ఉందని తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గత తుపానుల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి, అందుకు తగినట్లుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తుఫాను తీరం దాటే కాకినాడ, పరిసర ప్రాంతాలకు జాతీయ విపత్తు స్పందన దళం , రాష్ట్ర విపత్తు స్పందన దళం బృందాలను వెంటనే పంపాలని ఆదేశించారు. గాలులు, వర్షాల తీవ్రతను ముందుగానే అంచనా వేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లను పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సీఎంకు తెలిపారు. విశాఖపట్నంతో పాటు ఉమ్మడి గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. మరోవైపు, కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, రాయలసీమల్లోని పలుచోట్ల 21 సెంటీమీటర్లు లేదా అంతకంటే ఎక్కువ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

## తరుముకొస్తున్న 'మొంథా' తీవ్ర తుపాను.. పవన్ కల్యాణ్ తో కలిసి సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజి తరువాయి

భారీ వర్షాల కారణంగా వాగులు ఆకస్మికంగా పొంగిపొర్లే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొంథా తుపాను ప్రభావం, ప్రభుత్వ సన్నద్ధతపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

### తీరం దాటే ప్రాంతంపై ప్రత్యేక దృష్టి

ప్రస్తుతం మొంథా తుపాను అత్యంత వేగంగా తీరానికి సమీపిస్తోందని, ఈ అర్ధరాత్రికి కాకినాడకు దక్షిణంగా తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే కాకినాడ, మచిలీపట్నం, విశాఖపట్నం సహా పలు తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, తుపాను తీరం దాటే అవకాశం ఉన్న కాకినాడ పరిసర ప్రాంతాలకు తక్షణమే మరిన్ని ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను తరలించాలని ఆదేశించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యంత్రసామాగ్రి, కమ్యూనికేషన్ పరికరాలు, అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గడచిన అనుభవాలను, ముఖ్యంగా హుద్‌హుద్ తుపాను సృష్టించిన విధ్వంసాన్ని గుర్తుచేసుకుంటూ, అప్పటి స్ఫూర్తితో కేవలం నాలుగు రోజుల్లోనే ప్రజలను గట్టెక్కించామని, అదే పట్టుదలతో ఇప్పుడు పనిచేయాలని పిలుపునిచ్చారు.

### క్షేత్రస్థాయిలో పక్కా సమాచారం ఉండాలి

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎంత విస్తీర్ణంలో నీరు నిలిచింది, ఏయే వాగులు పొంగే ప్రమాదం ఉందో కచ్చితమైన అంచనాలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం నుంచి భారీ వర్షాలు నమోదవుతున్నందున ఎర్రకాలువకు ఎగువ నుంచి ఆకస్మిక వరద ప్రవాహం వచ్చే ప్రమాదం ఉందని, ఆ ప్రాంతంలో అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

### డ్రోన్లతో పర్యవేక్షణ, తక్షణ పునరుద్ధరణ

తుపాను ప్రభావంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 43 వేల హెక్టార్లలో పంట నీట మునిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కోనసీమ, ప్రకాశం, నంద్యాల, కడప, తూర్పుగోదావరి జిల్లాల్లో పంట నష్టం ఎక్కువగా ఉందని వివరించారు. ఈ సందర్భంగా పంట నష్టం వివరాలను రైతులు నేరుగా ప్రభుత్వానికి పంపేలా వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్‌లో మార్పులు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాలను, గాలుల కారణంగా కూలిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, టవర్లను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల్లోని 1.92 కోట్ల మందికి మొబైల్ ఫోన్ల ద్వారా హెచ్చరిక సందేశాలు పంపామని, 2,703 జనరేటర్లను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. అత్యవసర కమ్యూనికేషన్ కోసం పోలీస్ శాఖ 81 టవర్లతో వైర్‌లెస్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తుపాను కారణంగా రోడ్లపై చెట్లు, స్తంభాలు



కూలిపోయి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు... అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో తాను ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని, యంత్రాంగమంతా క్షేత్రస్థాయిలో ఉందని మంత్రి నారా లోకేశ్ సీఎంకు తెలిపారు. రాయలసీమలో ప్రస్తుతం వర్షాలు లేనందున కృష్ణా నది ప్రవాహాలను అక్కడి చెరువులకు మళ్లించి, ఒక్క టీఎంసీ నీటిని కూడా వృథా చేయవద్దని జలవనరుల శాఖ అధికారులకు చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతులకు గుడ్ న్యూస్.. ఎరువులపై కిషన్‌రెడ్డి కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి



ఢిల్లీ, అక్టోబరు 28 : ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై.. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఇవాళ(మంగళవారం) పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గత 11 ఏళ్లుగా కారక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో ఇవాళ(మంగళవారం) కేంద్ర కేబినెట్ మరో చారిత్రక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులపై ఎరువుల ధరలు భారం పడకుండా, ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి . అంతర్జాతీయంగా వివిధ కారణాలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ.. ఈ ధరల ప్రభావం ఏమాత్రం రైతులపై పడకుండా చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు. ఈ ప్రయత్నంలో భాగంగా.. ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై పడుతున్న భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు కిషన్‌రెడ్డి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఇవాళ సమావేశమైన కేంద్ర కేబినెట్.. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి.. డై అల్యూమినియం ఫాస్ఫేట్ మోనో అల్యూమినియం ఫాస్ఫేట్ మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ , ట్రిపుల్ సూపర్ ఫాస్ఫేట్ , 3 గ్రేడ్స్ ఆఫ్ సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ పొటాష్ డెరైవ్డ్ మొలాసెస్ అల్యూమినియం సల్ఫేట్ వంటి దాదాపు 28 ఫెర్టిలైజర్స్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలకు (న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ) అమలు చేయాలని నిర్ణయించిందని వివరించారు కిషన్‌రెడ్డి. ఇందుకోసం.. అంతర్జాతీయంగా పెరిగిన ధరలతో ఈ ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై భారం పడకుండా.. లో భాగంగా.. 2025 - 2026 రబీ సీజన్ కోసం రూ.37,952 కోట్లు కేటాయిస్తున్నట్లు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. ఇది ఎరువులు ఉత్పత్తి కంపెనీలకు కూడా భారం పడకుండా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి . కరోనా సమయంలో అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ.. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, దీని ప్రభావం రైతులపై పడకుండా.. ఆ భారాన్ని కేంద్రమే భరించిందని స్పష్టం చేశారు. దీంతో.. రూ.1,350లకే.. 50 కేజీల బస్తా రైతుకు అందిందని వివరించారు. ఆ తర్వాత కూడా.. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ ధర పెరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కరోనానంతర పరిస్థితుల్లోనూ, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా.. ఎరువుల తయారీ కంపెనీలపై ఆర్థికభారాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తోందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి . దీనికితోడు, 2025 సంవత్సరానికి గానూ.. మార్చ్, జూలై నెలల మధ్యలో అంటే.. 5 నెలల్లోనూ.. ఫర్టిలైజర్ల ఇన్‌పుట్ కాస్ట్ దాదాపు 25శాతం వరకు (ఉదాహరణకు మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ - పెరిగిందని తెలిపారు. ఈ భారం ఎరువుల ఉత్పత్తుల కంపెనీలపై పడకుండా.. ద్వారా.. పరిహారం అందించేందుకు కేంద్రప్రభుత్వం దశలవారిగా నిధులను విడుదల చేస్తోందని వెల్లడించారు. ఇవాళ్టి కేంద్ర కేబినెట్ రూ. 37,952 కోట్లను 2025-26 రబీ సీజన్ కోసం విడుదల చేయాలని నిర్ణయంచడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి .ఎలాంటి పరిస్థితుల్లోనైనా.. మన రైతులకు ఎరువుల కొరత ఉండకూడదనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగానే.. రష్యా - ఉక్రెయిన్ యుద్ధ సమయం, ఆ తర్వాత నెలకొన్న జియోపొలిటికల్ సమస్యల సందర్భంలోనూ.. ఎరువుల కొరత దేశంలో లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. దీని వల్ల తెలంగాణ రైతులకు కూడా మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి.తెలంగాణలోనూ.. రైతుల అవసరాలకు అనుగుణంగా సరిపోయే యూరియాను కేంద్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని స్పష్టం చేశారు. 2025 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి.. 9.8 లక్షల మెట్రిక్ టన్నుల డిమాండ్ ఉండగా.. కేంద్ర ప్రభుత్వం.. 10.28 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను అందుబాటులో ఉంచిందని వెల్లడించారు. మొత్తంగా 9.79 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్ముడైనట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని అన్నారు. గతేడాది ఖరీఫ్‌తో పోలిస్తే.. 13వేల మెట్రిక్ టన్నుల ఎక్కువగా అమ్ముడయ్యాయని వివరించారు. వివిధ రాష్ట్రాల్లోని ఎరువుల తయారీ కంపెనీల నుంచి ఎరువులను సేకరించడంతోపాటుగా.. విదేశాల నుంచి పెద్దఎత్తున దిగుమతి చేసుకోవడం ద్వారా.. దేశంలో యూరియా కొరత తగ్గించేందుకు కేంద్రం చొరవతీసుకుందని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి . ఇది కాకుండా.. తెలంగాణలోని రామగుండంలోని %=ఖీజూ%లో వివిధ కారణాలతో ఆగిన ఎరువుల ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పుకొచ్చారు. మొత్తం సామర్థ్యం రోజుకు.. 3,850 మెట్రిక్ టన్నులు కాగా.. అక్టోబర్ 2 (దసరా) నుంచి సామర్థ్యంలో 90శాతం ఉత్పత్తి అంటే.. 3,500 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ప్రారంభమైందని తెలిపారు. ఇందులో 45శాతం తెలంగాణ రైతాంగం కోసం కేటాయించిందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి. రామగుండం ఎరువుల కర్మాగారంలో సింథటిక్ గ్యాస్ లీకేజీ కారణంగా.. 2025 ఆగస్టు 14 నుంచి ఉత్పత్తి ఆగిపోయిందని చెప్పుకొచ్చారు. విదేశాల నుంచి నిపుణులు రంగంలోకి దిగిన తర్వాత హైడ్రోజన్ వాయువు లీకేజీని ఆపి.. పలు పరీక్షల అనంతరం.. దసరా రోజు నుంచి ఉత్పత్తి ప్రారంభమైందని తెలిపారు. అక్టోబరులో లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా.. ఇందులో 45వేల మెట్రిక్ టన్నులు తెలంగాణకు కేటాయించారని స్పష్టం చేశారు. విషవాయువుల లీకేజీని అరికట్టడంలో పనిచేసిన ప్రతి కార్మికుడికీ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఉత్పత్తి ప్రారంభం కావడంతో మళ్లీ తెలంగాణ రైతాంగానికి అవసరమైనంతమేర యూరియా అందుబాటులోకి రావడం సంతోషకరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి మాజీ ఎంపీ నామ నివాళ్లు

మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు కు మాజీ ఎంపీ నామ పరామర్శ.



**అక్షర విజేత ఖమ్మం:-** కేసీఆర్ కు బావ, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి మరణ వార్త తెలిసిన వెంటనే మాజీ నామ నాగేశ్వరరావు హైదరాబాద్ నందు కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు. అనంతరం హరీశ్ రావు తో మాట్లాడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన డిచ్పల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష జరిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు కలెక్టర్ వెంట ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, తహసీల్దార్ సతీష్, స్థానిక అధికారులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎమ్మార్వో



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలం హిందూపూర్ పాఠశాలలో తహసిల్దార్ వెంకటేష్ ఆకస్మికంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఉపాధ్యాయుల హాజరును కూడా పరిశీలించారు.

# నూతన ఎంపీడీవో గా కిషోర్ కుమార్ బాధ్యతలు



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో కిశోర్ కుమార బాధ్యతలు స్వీకరించారు. . ఈ సందర్భంగా ఎంపీడీవో కిశోర్ కుమార మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి తమకు తెలియజేయాలని వాటిని పరిష్కరించే దిశగా తాము కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలని అన్నారు.

# పండితాపురం లో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మల్లి బాబు యాదవ్





**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు పొంగులేటి ముఖ్య అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పొంగు లేటి అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనన్న అభిమానులకు ఈరోజు ఒక పండుగ రోజు అని, పుట్టినరోజులు అందరికీ వస్తాయి, సంవత్సరాలు క్యాలెండర్లు మాత్రమే మారుతుంటాయని, పుట్టినందుకు జీవితంలో ఏదైనా సేవ చేయాలని తపన పడేవాళ్లు కొంతమంది మాత్రమే ఉంటారని, అలాంటి వ్యక్తుల జాబితాలో మన పొంగులేటి శ్రీనన్న అన్నా నాకు ఆపద ఉందని పిలిస్తే ఎక్కడ ఉన్నా మనకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సహాయం చేసే వ్యక్తి అని, అభివర్ణించారు. ప్రజల కోసం నిత్యం శ్రమిస్తూ, చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి వ్యక్తిని గుర్తుపట్టి పలకరించుకుంటూ క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ ఎవరికి ఏమి కావాలో తెలుసుకుని వాటిని అక్కడికక్కడే పరిష్కరించుకుంటూ ముందుకెళ్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు పొంగులేటి అని, నేడు మంత్రిగా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూ గతంలో ఎవరు చేయలేని విధంగా భూ సంస్కరణలు చేపట్టి ప్రతి యజమానికి భూమిపై శాశ్వతమైన హక్కు కల్పించే విధంగా సంచలనమైన నిర్ణయాలు తీసుకున్నారని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇల్లు లేని పేదలను గుర్తించి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా, ఎవరికి డబ్బులు ఇవ్వకుండా ప్రతి సోమవారం ఇండ్ల యొక్క స్థితిని బట్టి డైరెక్ట్ గా ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు వేయడం జరుగుతుందని, ఒక మంత్రి గానే కాకుండా ఒక మహా వ్యక్తిగా దమ్ము ధైర్యం ఉన్న కీర్తిశేషులు దివంగత నేత డాక్టర్ వైయస్సార్ తర్వాత ఇలాంటి వ్యక్తిని చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ జక్కంపూడి వెంకటేశ్వర్లు అంబడిపూడి సత్యం, మేకల మల్లికార్జునరావు ఎస్ కే రబ్బానీ పాషా, మేకల మహేష్ బాబుశీలం పుల్లయ్య, గుగులోత్ రవి దే రంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, చల్ల మల్లయ్య, భూక్య నాగేంద్రబాబు పాడబండ్ల ప్రసాదు, బండి లక్ష్మీనర్సు, బండి ఉపేందర్, చల్ల పెద్ద మల్లయ్య, బండి ఎల్లయ్య, జలగం శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, బానోతు లక్ష్మ చింతల వెంకటేశ్వర్లు, బొడ్డు లక్ష్మీనారాయణ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# విజ్ఞానార్జన లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించండి



ఇంటర్ విద్య ప్రత్యేక అధికారి ఒడ్డెన్న ఆదేశం







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో విద్యార్థిని, విద్యార్థులు తరగతులకు హాజరైనప్పటికీ పాఠాలను విని విజ్ఞానాన్ని సంపాదించడంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న అధ్యాపకులను ఆదేశించారు. మంగళవారం నిజామాబాద్ జిల్లాలోని వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధుమలాంచ జూనియర్ కళాశాలలను ఆయన తనిఖీ చేశారు. ఆయా కళాశాలలో తరగతి గదులను సందర్శించి విద్యార్థుల విద్యాభ్యాసం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈ సమావేశాలలో జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ కూడా పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి విద్యార్థినిలను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకులపైనే ఉందని జిల్లా ప్రత్యేక అధికారి ఒడ్డెన్న అన్నారు. ప్రతి అధ్యాపకుడు వృత్తి నిబద్ధతతో పనిచేస్తూ వృత్తి ధర్మాన్ని నెరవేర్చాలని ఆదేశించారు. అధ్యాపకులుగా వచ్చిన అవకాశాన్ని పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపైనే ఉందని అన్నారు. ఇంటర్ విద్యార్థులకు నవంబర్ నెలలో సిలబస్ పూర్తి చేసి ప్రాక్టికల్స్ కు సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలలో మరమ్మత్తుల కోసం ఇంటర్ విద్యా బోర్డు కేటాయించిన నిధులను వినియోగించుకొని సివిల్, ఎలక్ట్రికల్, ఫర్నిచర్ ఇతర అన్ని మరమ్మతులు పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు. అలాగే ప్రయోగశాలలకు కేటాయించిన నిధులను వినియోగించుకొని వెంటనే ప్రాక్టికల్స్ కు అవసరమైన మెటీరియల్ ఇతర సామాగ్రిని సమకూర్చుకోవాలని జిల్లా ఇంటర్ విద్య ప్రత్యేక అధికారి ఆదేశించారు. ఇంటర్ బోర్డ్ కేటాయించిన నిధులను వినియోగించుకున్న తర్వాత సర్టిఫికెట్లను జిల్లా డీ.ఐ.ఈ.ఓ. కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ మాట్లాడుతూ ఇంకా విద్యార్థుల యుడైస్, అపార్ పనులు పూర్తికాని కళాశాలలో వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా విద్యార్థుల అటెండెన్స్ కు పూర్తి స్థాయిలో విద్యార్థులు హాజరయ్యేట్టుగా ప్రిన్సిపాల్ లు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. హెచ్.ఆర్.ఎం.ఎస్. పోర్టల్ ద్వారానే అధ్యాపకులు సెలవు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అలాగే ఆన్లైన్ ద్వారానే టీచింగ్ డైరీ ను నమోదు చేయాలని ఆదేశించారు. నవంబర్ మొదటి వారంలోనే ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించేందుకు ఇంటర్ బోర్డు తేదీలను ప్రకటిస్తుందని, భవిష్యత్తులో విద్యార్థులను చదువుపై శ్రద్ధ వహించేలా ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు కృషి చేయాలన్నారు. గత సంవత్సరం నిర్వహించిన 90 రోజుల ప్రణాళికను ఈసారి కూడా అమలు చేసే అవకాశం ఉందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. కళాశాలలో ఫర్నిచర్ కూడా మరమ్మతులు చేయించి ఇంకా విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన డెస్క్ బెంచిలను సమకూర్చుకునేందుకు వెంటనే ప్రతిపాదనలను పంపాలని అన్నారు. కళాశాలల సమావశాలలో వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్పన, కోటగిరి కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ పాషా, బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నిఖత్ కౌసర్, బోధన్ మధుమలాంచ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జాఫర్, అన్ని కళాశాలల బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫాన్ లలో కూడా అంతరాయం లేని విద్యుత్ సరఫరా దిశగా చర్యలు



రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు.

మధిరలో విద్యుత్ రంగం ఆధునీకరణకు నాంది.

27.76 కోట్లతో భూగర్భ విద్యుత్ కేబుల్ పనులకు శ్రీకారం.

మధిర పట్టణంలో భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం.





**అక్షర విజేత ఖమ్మం:-** భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర పట్టణంలో పర్యటించి 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ**

తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని తెలిపారు. పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా 27 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ 3.5 కిమీ 33 కేవి లైన్, 17.3 కిలో మీటర్ల 11కేవి లైన్, 15 కిలోమీటర్ల ఎల్.టీ. లైన్ భూగర్భంలో వేయడం జరుగుతుందని అన్నారు. మధిర సబ్ స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, విజయవాడ రోడ్డు లోని హెచ్.పి. గ్యాస్ గోడౌన్ (రెండు వైపులా), వైయస్సార్ విగ్రహం నుండి అంబర్ పేట చెరువు వరకు ప్రస్తుత 11 కేవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చుటకు ప్రతిపాదించామని, నందిగామ బైపాస్ రోడ్డు హెచ్.పి. పెట్రోల్ బంకు నుండి డంప్ యార్డ్ వరకు భూ గర్భ విద్యుత్తు లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు. భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో వైర్లు వేలాడకుండా అందంగా కనపడుతుందని, కాలుష్యం, విద్యుత్ ప్రమాదాలు తగ్గుతాయని, రోడ్ల పక్కన మంచి చెట్లు పెంచుకోవచ్చని అన్నారు. భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే హాజరు కావడం జరుగుతుందని అన్నారు. ఇందిరా గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ పెంపు లక్ష్యంగా ప్రత్యేక పాలసీ తీసుకొని వచ్చామని, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఏసిపి కే పి వి రాజు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. ఈ వారం రోజులలో రాచకొండలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ లు, ఎస్ఏ రైటింగ్ కాంపిటీషన్, షార్ట్ ఫిలిం కాంపిటీషన్, ఫోటోగ్రఫీ కాంపిటీషన్ నిర్వహించారు. అనంతరం వారికి డయల్ -100, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు, పోక్సో చట్టం, మరియు సీసీ కెమెరాల ఉపయోగాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అక్టోబర్ 21 నుండి ఈనెల వరకు 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకి పది రోజులపాటు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీరాజు, సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. అలాగే రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయవద్దని, లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేని వాహనాలను నడపవద్దని సూచించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడపకూడదని హెచ్చరించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు ప్రథమ చికిత్స అందించడం గురించి, అలాగే గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. సైబర్ నేరాల గురించి ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఎవరైనా మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహవంతంగా పాల్గొని పోలీసులకు నివాళులు అర్పించారు.

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ఆరుగురికి జైలు శిక్ష, 10 మందికి జరిమానా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 16 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్ మంగళవారం రోజు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ముందు హాజరుపరచగా 10 మందికి రూ.13,000ల విధించి మిగితా 6 గురు వ్యక్తులకు జైలు శిక్ష విధించారు. జైలు శిక్ష పడిన వారిలో ఎల్లమ్మ గుట్టకు చెందిన బిందెల కార్తీక్, కంత్రి వర్జిశ్వర్అనే వ్యక్తులకు ఒకరోజు చొప్పన జైలు శిక్ష, అలాగే ముప్కల్ కు చెందిన ఆకుల హరీష్, సతీష్ నగర్ షేక్ యూసుఫ్, అల్లే వంశీ (ఆర్టిసి కాలనీ) అను వ్యక్తులకు రెండు రోజుల జైలుశిక్ష విధించారు. మెగావా దేవిసింగ్ (గాంధారి)కు 4 రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భముగా ఏసీపీ, ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు ఎట్టి పరిస్థిలో మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ లేని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు నిర్వహించిన భూక్యా సురేష్ నాయక్








**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల జలగం నగర్ నందు శ్రీనివాస రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి కేక్ కట్ చేసిన అనంతరం పెద్ద తండా పరిధిలో గల మెఫీ మానసిక వికలాంగుల కేంద్రం లో మానసిక వికలాంగులతో కేక్ కట్ చేయించి అన్నధాన కార్యక్రమం నిర్వహించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమాలకి ముఖ్య అతిధి గా మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు హాజరయ్యారు, వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబ్బటి సుబ్బారావు, కందుకూరువెంకటనారాయణ,బానోత్ కిషోర్, బానోత్ హరి,అశోక్ నాయక్,పాలేరునియోజక వర్గ అత్మా కమిటీ డైరెక్టర్ ఎన్.పి. చారి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, సంగయ్య,శేషిరెడ్డి, సురేష్ రెడ్డి, రమేష్, కిరణ్, రాము మరియు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండె రోగులకు భరోసా నిచ్చిన డాక్టర్ ప్రమోద్..




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** గుండె చికిత్సతో జీవితానికి భరోసా ఇవ్వచ్చని డా. ప్రమోద్ కుమార్ స్పష్టం చేశారు. గత రెండు దశబ్దాలుగా 3000 పై చిలుకు హృద్రోగులకు వైద్య చికిత్స అందించి గుండె సంరక్షణలో తనదైన ముద్ర వేసుకున్నారు. సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టుగా సేవలు కందిస్తున్న ఆయన ప్రపంచంలోనే అత్యుత్తమ విజయాన్ని సాధించారని వెల్లడించారు. ఇప్పటికి వరకు 20,000కి పైగా పీటీసీఏ (స్టెంట్) శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన ఆయన, అందులో 3,000 మందికి పైగా రోగులను క్రమపద్ధతిలో ఫాలో-అప్ చేసి అరుదైన రికార్డును నెలకొల్పినట్లు స్పష్టం చేశారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఒక వైద్యుని ఆధ్వర్యంలో నిర్వహించిన అతిపెద్ద ఫాలో-అప్ గా రికార్డ్ సృష్టించారు. క్లినికల్ ఖచ్చితత్వం, రోగి భద్రత, మానవతా సేవతో కూడిన ఆయన నిబద్ధతకు నిదర్శనం నిలిచిందన్నారు. కేవలం ఒక శస్త్రచికిత్స మాత్రమే కాదని,ఆ రోగికి జీవితం పై ఆశ, ధైర్యం కల్పించారని వివరించారు.

## బోర్డు అభివృద్ధిలో మాదిగల భాగస్వామ్యం-ఇటుక గోపి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రబాద్ కంటోన్మెంట్ బోర్డు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఈఓ అరవింద్ ద్వివేదిని మాదిగల వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రతినిధుల బృందం మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం అయనను శాలువాతో సన్మానించనట్లు ప్రతినిధి ఇటుక గోపి వివరించారు. కంటోన్మెంట్ పరిధిలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, స్థానిక ప్రజల సంక్షేమ పథకాల అమలులో అధికారులతో సమన్వయం చేస్తూ సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఇటుక గోపి మాదిగ, రొట్టెల సునిల్ మాదిగ, ఏ.ఎల్. ఆనంద్ మాదిగ, అడ్వకేట్ వినోద్ మాదిగ, దర్గ రవి మాదిగ, దర్గ శ్రీను మాదిగ, సంద్రపా నాగరాజు మాదిగ, వెంకట్రావు మాదిగ, విజేయ్ మాదిగ, రాకేష్ మాదిగ, బాబు మాదిగ, డప్పులు శేఖర్ మాదిగ, శత్రు మాదిగ, సత్యం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టి జిల్లా అధ్యక్షుడిగా బాస రమేష్ యాదవ్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లన్నకు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బాస రమేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులుగా ప్రకటించినందుకు ముందుగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. నామీద ఎంతో నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్ప చెప్పినందుకు పార్టీ ఆదేశానుసారం, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సూచించిన విధంగా ముందుకు వెళ్తానని అన్నారు. ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఆకుల హనుమాన్ల కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుంతుల సందీప్, పటేలసుదవోయిన సతీష్ గౌడ్, రవిరాజ్ ముదిరాజ్, భాస్కర్ మాల, శంకర్ పటేల్, శ్యామ్ మాదిగ, రవి రాజ్ బట్టు, రాజ్, అశోక్ నాయక్, ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

## పంజాల ఐలయ్య కు సాహితీ సేవ రత్న పురస్కారం



**అక్షర విజేత :** మ్మం కు చెందిన కవి రచయితపంజాల ఐలయ్య కు సాహితీ సేవ రత్న చిక్క రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారాన్ని అందజేశారు. మంగళవారం హైదరాబాద్ త్యాగరాజ గానసభలో అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఆ సంస్థ అధ్యక్షులు రవికుమార్ , విశిష్ట అతిధి బింగి నరేందర్ గౌడ్ దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు.

## గ్రామన్ని అభివృద్ధి పథలో బాటలో నడిపించే దిశగా బిజేపీ యువ నాయకుడు విటయ్యాలా నర్సిములు





**అక్షర విజేత షాద్నగర్ :** విపరీతంగా వర్షాలు కురవడంతో రోడ్లన్నీ గుంతల మయం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు . ఇది గమనించిన గ్రామస్తులు మరియు ప్రయాణికులు బిజెపి నాయకులు సంప్రదించగా తన సొంత డబ్బులతో ఐమాక్స్ వీటి దీపాలు కిషన్ నగర్ మరియు రామేశ్వరం వెళ్లే రోడ్డు పూర్తిగా కావడంతో కంకర వేసి మట్టి ట్రాక్టర్ తో కనికర మట్టి వేసి దాన్ని చదవ చేసి ప్రయాణికులు నడిచే విధంగా రోడ్డు మరమ్మతులు చేయించడం జరిగింది ఇలాంటి మంచి పనులు ముందు ముందు చేయాలని గ్రామస్తులు అతనికోరుకుంటూనన్నా రు రవాణాకు ప్రజలకు రాకపోకలక ఇబ్బంది కలగకుండా రోడ్లన్నీ మార్మతులు చేయాగ అతని అభినందనలు తెలియచేశారు.


## విరహత్ అలీ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

జర్నలిస్టు సమాజానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి

టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్

విరాహత్ అలీ మాటలు జర్నలిస్టులను బాధపెట్టాయి

రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శేరిబాయి గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైల సైదులు



**అక్షర విజేత,చేవెళ్ల :** హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల నేపథ్యంలో టీఎస్ యుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ జర్నలిస్టులను ఉద్దేశించి విష సర్పాలు, కుట్రలు, బుడ్డ సంఘాలు, బుడార్ ఖాన్లు, కాళ్లలోకి దూరడం వంటి అభ్యంతరకర వ్యాఖ్యలు దురదృష్టకరం. గతంలో కూడా సంఘాలను, జర్నలిస్టులను కించపరిచేలా విరహత్ అలీ ప్రకటనలు చేశారు. విరహత్ అలీ వ్యాఖ్యలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రంగా రెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఆయన వైఖరిని జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు సోషల్ మీడియాలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. అయినా ఇప్పటివరకు విరహత్ ఆ సంఘం పెద్దలు స్పందించకపోవడం బాధాకరం అని ప్రకటనలో పేర్కొన్నారు. విరహత్ అలీ తన వ్యాఖ్యలపై జర్నలిస్టులకు భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ లా స్పాట్ అడ్మిషన్లు నిర్వహణ కై అనుమతివ్వాలని వినతి



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రామావత్ లాల్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉన్నత విద్యా శాఖ మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డికి తెలంగాణ యూనివర్సిటీలోని ఖాళీగా ఉన్న లా సీట్ల భర్తీకి అనుమతి ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రామావత్ లాల్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న లా అడ్మిషన్లను భర్తీ చేయడంతో నిజామాబాద్ జిల్లా గ్రామీణ ప్రాంతంలో లా చదువుకునే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. దీనికి ఉన్నత విద్యా శాఖ మండల చైర్మన్ సానుకూలంగా స్పందించి విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని అన్నారు.

## విజన్ సంస్థ సమక్షంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ( వీసీపీసీ) ఏర్పాటు





**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/కొల్లంపల్లి మంగళవారం :** నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలో విజన్ ఆర్గనైజేషన్ సభ్యుల సమక్షం లో గ్రామ కార్యదర్శి అబ్దుల్ ఖాదర్ గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకోవాలని,బాల్య వివాహ రహిత గ్రామంగా నిలపాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ జిల్లా సమన్వయకర్త సి. రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి బాల్య వివాహలు జరగొద్దని వాటికి గల శిక్షలు చట్టాలు గూర్చి వివరించారు. బాల్యకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని అందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. కమ్యూనిటీ మొబైలైజర్ రమేశ్ మాట్లాడుతూ విజన్ సంస్థ జిల్లా లో చేపట్టే వివిధ కార్యక్రమాలు, సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వివిధ మత పెద్దలు పంచాయతీ కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రేవల్లి మండలంలో ముంచేస్తున్న ముసురు

చేతికొచ్చిన పంట, రైతు కంట నీరు

రోడ్లు దెబ్బతిని బురదమయంగా మారి వాహనదారులకు ఇబ్బందులు







**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** రేవల్లి మండలంలో శుక్రవారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురుకు చేతికొచ్చిన పంట నష్టాన్ని కలిగిస్తుంది రైతన్నకు దీంతో రైతు కట్ట తడి పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోతకు వచ్చిన పంటను ఆరాబెట్టుకోవడానికి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ సతమతపడుతున్నాడు రైతన్న. చాలా రోజుల నుంచి గత వర్షాలకు రోడ్లు దెబ్బతిని బురద మయంగా మారి రేవల్లి మండల కేంద్రం నుండి వనపర్తి జిల్లా కేంద్రానికి వెళ్లాలన్న ఇటు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రానికి అలాగే తలపునూరు గ్రామాలకు వెళ్లాలన్న వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్కడ గుంత ఉందో ఎక్కడ మంచిగా రోడ్డు ఉందో అర్థం కాక తమ ప్రయాణాన్ని అష్ట కష్టాల మీద గమ్యాన్ని చేరుకుంటున్నారు. ఇలాగే ఎడతెరిపి లేకుండా వర్షం గాని, ముసరుగాని పడితే రేవల్లి మండలంలోని పలు గ్రామాలు రోడ్లు అలాగే పంట నష్టం కలిగే అవకాశం ఉందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

తెలంగాణ హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్




**కేసముద్రం అక్షర విజేత :** కేసముద్రం హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ హమాలీ%ఊ%మిల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు అనుబంధం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం కేసముద్రం మండలం మార్కెట్ యార్డులో అధ్యక్షులు మిట్ట గడుపుల వెంకన్న అధ్యక్షతన ఏర్పాటుచేసిన హమాలీ యూనియన్ బ్రాంచ్ కమిటీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు నిత్యం బరువులు మోసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హమాలీల పట్ల ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నాయని విమర్శించారు. హమాలీలు నిత్యం బరువులు మోయడం వలన మోకాళ్ళు,నడుము నొప్పులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చాలీచాలని వేతనాలతో కుటుంబాలు దుర్భరమైన జీవనం గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని,నెలకు 6వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని,పక్కా గృహాలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా మిట్ట గడుపుల వెంకన్న, అధ్యక్షులుగా బండి రాజు, ఉపాధ్యక్షులు గుగులోతు లాలు, ప్రధాన కార్యదర్శి బండారి వేంకన్న, సహాయ కార్యదర్శి మేకల రాజు, కోశాధికారి అంగోతు నరేష్,కార్యావర్గ సభ్యులు భూక్యా బిచ్చ,నునవత్ బాలు,ఎన్నికల బ్రహ్మం,తూల్ల యాకయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాసు సూరయ్య సీట్ల సంజీవ, సురేష్, శ్రీనివాస్ రెడ్డి,వెంకన్న, ఉప్పలయ్య, కూమారస్వామి,కొడి పర్వతాలు,పిర్నాకి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఇందు కళాశాల కాంట్రాక్ట్ బిల్డర్స్ తో సిఐటియు సంఘాల చర్చలు

### చనిపోయిన కార్మికునికి కాంట్రాక్ట్ బిల్డర్స్ 10లక్షల పరిహారం.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం శ్రీ ఇందు కాలేజీలో 25 అక్టోబర్ 2025 న ఒడిశా కార్మికుడు బిల్డింగ్ పైనుంచి కింద పడి చనిపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడంతో మంగళవారం తూర్క యంజాల్ సీఐటీయూ కార్యాలయంలో చర్చలు జరపడం జరిగింది. కాంట్రాక్టు బిల్డర్స్ ముందుకొచ్చి 10 లక్షల రూపాయలు కార్మికునికి ఇస్తామని చెప్పారు. 5లక్షల 50 వేలు నగదు చేతికి ఇచ్చామని, మిగతా 4లక్షల 50 వేల రూపాయలు పది రోజుల తర్వాత వాళ్ళ కుటుంబానికి ఒరిస్సా నుంచి రాగానే చెక్కు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింత పట్ల ఎల్లేశ, సెంట్రింగ్ కాంట్రాక్టర్ నరసింహారెడ్డి, బిల్డింగ్ కాంట్రాక్టు యూనియన్ అసోసియేషన్ బి.బాగి రెడ్డి, జంగారెడ్డి, శంకర్, సిఐటియు నాయకులు సత్యనారాయణ, బి.యాదగిరి, యంజల్ సెంట్రింగ్ యూనియన్ ఓంరెడ్డి, ఏ.శేఖర్, మల్లికార్జున, యూనియన్ సీఐటీయూ నాయకులు కొంగర జంగయ్య, బోస్పొలి రాజు, సెంట్రింగ్ మేస్త్రిలు సిహెచ్ రమేష్, ఎస్.మహేందర్, బలవంత రెడ్డి, డి.రమేష్, కె.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి మృతిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ సంతాపం



**అక్షర విజేత షాద్నగర్ :** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణించడంపై షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని వారి నివాసంలో షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్ళి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హరీష్ రావు, వారి కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు మురళీకృష్ణ యాదవ్ తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో ప్రజలతో ఫెల్ట్ నీడ్స్ సేకరణ కృష్ణ ఎస్సై ఎస్ యం నవీద్

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్ ఉత్తర్వుల మేరకు



**అక్షర విజేత కృష్ణ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంలో కృష్ణ పోలీసులు కృష్ణ మండలంలోని గుడేబలూరు ప్రజలను కలుసుకొని ఫెల్ట్ నీడ్స్ ప్రజల అవసరాలు, సమస్యలు, సూచనలు గురించి తెలుసుకున్నారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, పోలీస్ సేవల మెరుగుదల దిశగా ప్రజల అభిప్రాయాలు సేకరించడం ద్వారా పోలీస్-ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలపరచడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని పోలీసు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామస్తులతో నేరుగా మాట్లాడి, వారి భద్రతా సమస్యలు, స్త్రీల భద్రత, సైబర్ నేరాల అవగాహన, ట్రాఫిక్ నియమాలపై చర్చించారు. ప్రజలు కూడా తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అధికారులు ప్రజల సూచనలను శ్రద్ధగా విని, సంబంధిత విభాగాల ద్వారా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కృష్ణ ఎస్ఐ ఎస్ యం నవీద్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి ఆత్మస్ఫూర్తితో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం, పోలీస్ సేవలను మరింత సద్వినియోగం చేసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశం" అని తెలిపారు

# విద్యుత్ ఉపకేంద్రానికి భూమి పూజ చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి



**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో నూతన విద్యుత్తు ఉపకేంద్ర నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారుల సమక్షంలో మంగళవారం భూమి పూజ చేశారు. రేమడిచర్లగ్రామంలో 33/11 కెవి నూతన విద్యుత్తు ఉపకేంద్రం నెలకొల్పటం వలన విద్యుత్ ఇబ్బందులు ఉండవని,గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిరంతరం కొనసాగేవెందుకు రైతులకు పరిశ్రమలకు సౌకర్యవంతంగా ఉండేందుకు ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఉపకేంద్రం నిర్మాణం పూర్తయిన తర్వాత పరిసర గ్రామాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరాయంగా స్థిరమైన విద్యుత్ సరఫరా లభిస్తుందని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండల నాయకులు, కలెక్టర్ గ్రామస్తులు,వివిధ హెూదాలో ఉన్న అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ఆందోళన

### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో భారీ ధర్నా

### పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ



**అక్షర విజేత,చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ వార్డులో మంగళవారం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించడం జరిగింది.మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ.8,500 కోట్ల బకాయిలు విడుదల చేసే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు తో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుంది. పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ వాటిని కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందుల గురి చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ తో పెండింగ్లో పెట్టుకొని మరో ఎన్నికలకు సిద్ధమవుతున్నారని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో విద్యార్థులు గుర్తుకొస్తారు కానీ అధికారం వచ్చినాక విద్యార్థులు గుర్తురారని ఆరోపించారు. ప్రభుత్వము ఇకనైనా విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని మరియు రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడు మరియు హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చెప్పడతామని స్కాలర్షిప్ మీరిచ్చే భిక్ష కాదు అది మా హక్కు అని అదే విడుదల చేయకపోతే మీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు విద్యార్థి జీవితాలతో చెలగాటమాడితే బాగుండదని దృష్టిలో పెట్టుకుంటే మంచిదని తెలిపారు విడుదల చేయకపోతే ఎక్కడికక్కడ నీ రాజకీయ అసెంబ్లీ ముట్టడిస్తూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లు మంత్రులను అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ ధారా పవన్ కళ్యాణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్, చందు, వివేకానంద, హరికృష్ణ, ఆకాష్, వెంకటేష్, నరేష్, శివ, రాజేశ్వరి, జేశ్వర్, మణిదీప్,విద్యాతులు తదితరులు పాల్గొన్నారు

# 30న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

### పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

### బేగరి అరుణ్ కుమార్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి




**అక్షర విజేత, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో ముఖ్య నాయకుల సమావేశం ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాయికాడి.శంకర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి ప్రభుత్వాలు అన్నారు. విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో తమ పై చదువుల కోసం సర్టిఫికేట్స్ కోసం కళాశాల యాజమాన్యాల దగ్గరికి వెళితే ఫీజులు కడితే తప్ప సర్టిఫికెట్స్ ఇవ్వలేము అంటున్న పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ఏర్పడి 2ఏండ్లు కావొస్తున్న విద్యార్థులకు ఇవ్వాల్సిన 8వేల కోట్ల రూపాయల పైగా స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటికీ విడుదల చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. ఒక పక్క కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం విడుదల చేయకపోతే క్లాసులు నడపాకుండా తరగతుల బహిష్కరించిన దుస్థితి నెలకొన్నది. దీని ద్వారా విద్యార్థులు తమ క్లాసులు నష్టపోతున్నారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజులు కట్టమని ఒత్తిడి చేయకుండా విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వాలని అన్నారు.ఇంత జరుగుతున్న విద్యా వ్యవస్థ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అన్నారు. ఒక పక్క తల్లి దండ్రులు ఫీజులు కట్టలేక ప్రభుత్వం స్కాలర్ షిప్స్ విడుదల చేయక విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపివేస్తు పార్ట్ టైమ్ జాబులు చేసుకుంటున్నారు అని తెలిపారు. జిల్లాలో విద్యార్థులకు దాదాపు 750 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయి. రేవంత్ రెడ్డి విద్యా రంగానికి పెద్ద పీట వేస్తా అన్నారు కానీ ఆచరణలో మాత్రం శూన్యం అన్నారు.నేటికి విద్యా రంగానికి విద్యాశాఖ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్య పట్ల తమ చిత్త శుద్ధి ఉన్నదో అర్థం అవుతుంది అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క దఫా దఫాలుగా విడుదల చేస్తాం ముందుగా 1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి మాట తప్పారు. మాటలే తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వ ఎప్పటికైనా స్పందించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 30న జరిగే విద్యా సంస్థల బంద్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కాళాశాల యాజమాన్యం ఈ బంద్ కు సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బి. అరుణ్, జిల్లా నాయకులు వేణు, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రేశ్వంత్ ,చరణ్ గౌడ్, చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల సహాయ కార్యదర్శి మణికంఠ, మొయినాబాద్ మండల నాయకులు, విష్ణు, రవీందర్, ప్రదీప్ రెడ్డి,కాళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!







### ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు.

### బైక్ ర్యాలీలతో హెూరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా.

### రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ.

### వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం ఎంపీ ఆర్ఆర్ఆర్.





**అక్షర విజేత ఖమ్మం:-** వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు ... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హెూరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ప్లెక్సీలు, భారీ హెర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతీ పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

**ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో.**

మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

**ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా.**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో వెంపటి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తిరుమలాయపాలెం మండలంలో బెల్లం శ్రీను ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిగొండ మెయిన్ సెంటర్ లో దేవరపల్లి అనంత రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎం.వి. పాలెంలో మందపల్లి నాగమణి ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో, ఖమ్మం ఖానాపురంలో ని శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్పస్వాములకు డీసీసీ నాయకులు గుర్రాల శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాల్వఒడ్డులో అన్న క్యాంటీన్ లో మద్ది కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ ఆధ్వర్యంలో రామన్నపేటలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఖమ్మం నగరంలో పారా ఉదయ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీనిర్వహించి,బాణాసంచాలను కాల్చారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథబాబు ఆధ్వర్యంలో వెంకటగిరిలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో ఉడుముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, బైక్ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. సింగరేణి మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఇంకా అనేక ప్రాంతాల్లో శీనన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# 2న హైదరాబాద్ లో పెరిక సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** తెలంగాణ రాష్ట్ర పెరిక కుల పెద్దల సలహాలు సంప్రదింపుల తర్వాత సంఘ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని నియమించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు సందెల లింగం పేర్కొన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర పేరిక కుల సంఘం పెద్దలు హాజరుకానున్నారని, అందువల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న పెరిక కులస్తులు పెద్ద మొత్తంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి యువజన, విద్యార్థి, కల్చరల్, మీడియా, డాక్టర్స్, ఇంజనీర్స్, అడ్వకేట్స్, గెజిటెడ్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాలలు, యూనివర్సిటీల అధ్యాపకులు, సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ తదితర విభాగాలకు త్వరలోనే అధ్యక్ష, కన్వీనర్, కో కన్వీనర్ ల నియామకం జరుగుతుందని ఆయన వివరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం




**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో శంభీపూర్ ప్రాంతంలో ఉన్న కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ క్రిష్ణ ని ప్రజలు, కాలనీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడిన శంభీపూర్ క్రిష్ణ "ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం. ప్రజల అభ్యర్థనలకు, అవసరాలకు ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందిస్తూ పనిచేస్తున్నాం" అని పేర్కొన్నారు. అలాగే మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద దృష్టికి స్థానిక సమస్యలను తీసుకెళ్లి, వారి సహకారంతో సమర్థవంతమైన పరిష్కారాలు అందించే దిశగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని శంభీపూర్ క్రిష్ణ హామీ ఇచ్చారు

# ఆలీబాబా నలుగురు దొంగలు







## కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత సంతోష్ రావులు

## పదేళ్ల ప్రభుత్వంలో పోడు భూములు గుర్తుకు రాలేవా...!

## తాటిపత్రిలను రైతులకు పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గత కెసిఆర్ ప్రభుత్వం పేదవాడికి ఏమి చేయకుండా ఆలీబాబా నలుగురు దొంగల్లాగా లెక్క కెసిఆర్ హరీష్ రావు, కేటీఆర్, కవిత, సంతోష్ రావులు కలిసి తెలంగాణ సొమ్మును దోచుకున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళవారం జిల్లా వ్యవసాయ కమిటీ ఆధ్వర్యంలో మోపాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేసిన తాటి పత్రిల పంపిణీ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కెసిఆర్, వారి కుటుంబ సభ్యులు తెలంగాణపై పడి ప్రజల సొమ్మును దోచుకున్నారని విమర్శించారు. ముసలి కన్నీరు కారుస్తూ, మాజీ ఎంపీ కవిత మోపాల్ మండలంలో తిరుగుతూ పోడు భూముల గురించి మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. పదేళ్లు వారి ప్రభుత్వం ఉన్నప్పుడు పోడు భూముల గురించి ఊసే లేదని, దళితులకు మూడెకరాలు ఇస్తామని పదేళ్ల ప్రభుత్వంలో వారిని మోసం చేయడం జరిగిందని అన్నారు. 100 ఎలుకలు తిన్న పెళ్లి తీర్థయాత్ర చేసినట్టు కవిత వ్యవహారం ఉన్నదని అన్నారు. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని ఇంతవరకు ఇయ్యలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి కలను నిజం చేసిందని, కేవలం నిజామాబాద్ రూరల్ 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో పది సంవత్సరాలు చేయని పనిని కేవలం రెండు సంవత్సరాలలో ప్రజలకు సంక్షేమ పథకాలు ఉచిత రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, 500లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు సంక్షేమ కోసం రైతు భరోసా, రుణమాఫీ, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అందజేశామని అన్నారు. బిజెపి పాలిస్తున్న 15 రాష్ట్రాలలో ఇటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు. బిఆర్ఎస్, బిజెపి రెండు ఒకటే ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఎల్ఐసిలో పేద ప్రజలు దాచుకున్న డబ్బును ఆదాని అంబానీలకు నరేంద్ర మోడీ బదిలీ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. పేద ప్రజల డబ్బులను బ్యాంకులను మోసం చేసేవారికి అంటగట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఇలానే దేశాన్ని బిజెపి పాలిస్తే త్వరలో దేశాన్ని మొత్తాన్ని అమ్మేస్తారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు. బిజెపి వారికి ఎలక్షన్లు రాగానే రాముడు గుర్తొస్తాడని, రాముడు పేరుపైన ఓట్లు అడుక్కోవడం వాళ్లకి అలవాటైపోయిందన్నారు. దీన్నిప్రజలు గమనించి బిజెపి నాయకులను ఊర్లో తెలియకుండా చేయాలని అన్నారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఎంతో ఆకర్షితులైతున్నారని ప్రజల కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, గ్రామ సర్పంచ్ లుగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షలతో వరి ధాన్యం నానిపోతున్న క్రమంలో రైతులకు ఇబ్బంది కావడంతో వరి ధాన్యాన్ని కాపాడాలని రైతులకు తాడిపత్రాలను ఇవ్వాలని నిర్ణయించమని అన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తాటి పత్రులను మోపాల్ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలోని రైతులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మోపాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, మోపాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాయిరెడ్డి , ఏఎంసీ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి పెంచాలి

## లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేపట్టేలా చూడాలి.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి పెంచాలని క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం నుండి ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై, డబుల్ బెడ్రూంల పంపిణీ ప్రక్రియపై, వనమహోత్సవం ఎన్ఆర్ఇజిఎస్, పారిశుద్ధ్యం, తదితర అంశాలపై కలెక్టర్ నారాయణ రెడ్డి ఆర్డీవోలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, హౌసింగ్ ఏ.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎపిఎమ్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటి వరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణం ఇంకా ప్రారంభం చేయని వాటిని వెంటనే ప్రారంభించాలని, మార్క్ అవుట్ చేసిన ఇండ్లను బేస్మెంట్ లెవల్ కు తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. నిజమైన పేద లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేపట్టేలా చూడాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న ఆయా మండలాల అధికారులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా చూడాలని, ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. వనమహోత్సవం పై సమీక్షిస్తూ ప్రతి గ్రామ, మునిసిపాలిటీ పరిధిలో అంగన్వాడి కేంద్రాలలో పాఠశాలల్లో ఇన్స్టిట్యూట్లో వైకుంఠ ధామాలలో, పల్లె ప్రగతి పార్కుల్లో నిర్దేశించిన లక్ష్యాలను 100శాతం పూర్తి అయ్యేలా మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కలను పరిశీలించుటకు టీంలు ఏర్పాటు చేసి నవంబర్ 1వ తేది నుండి పరిశీలించడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను 100శాతం పూర్తి చేయని వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా గ్రామీణ పథకం ద్వారా చేపట్టిన ఇండ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని పాఠశాలలో గురుకులాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్రతిరోజు పారిశుద్ధ్యం చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలలో గురుకులాలలో మరమ్మతులు చేపట్టవలసిన మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టాలని కొత్తగా నిర్మించే దగ్గర మరుగుదొడ్లను నిర్మించాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పి సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పిడి శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, సివిల్ సప్లై అధికారి వనజాత, విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, ఆర్డీవోలు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్ష పదవి అర్థ సుధాకర్ రెడ్డికే ఇవ్వాలి

## కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి అర్థ సుధాకర్ రెడ్డి

## మహిళలకు గౌరవం ఇచ్చే నాయకుడు

## కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న నాయకుడు అర్థ సుధాకర్ రెడ్డి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న నాయకుడు

## వికారాబాద్ టౌన్ మహిళా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ బక్క అర్చన యాదగిరి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని అర్థ సుధాకర్ రెడ్డికే కేటాయించాలని వికారాబాద్ టౌన్ మహిళా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బక్క అర్చన యాదగిరి అన్నారు. సోమవారం వికారాబాద్ టౌన్ మహిళా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బక్క అర్చన యాదగిరి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి అర్థ సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. కష్ట కాలంలో పార్టీని విడవకుండా ఆదుకున్న నాయకుడని అన్నారు. మహిళలకు అర్థ సుధాకర్ రెడ్డి ఎంతో గౌరవం ఇస్తాడని కొనియాడారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీ మారని మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.వికారాబాద్ పట్టణంలో సుధాకర్ రెడ్డి వల్లనే కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఎక్కువగా ఉందని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం కృషి చేసిన అర్థ సుధాకర్ రెడ్డికి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు. డిసిసి అధ్యక్ష పదవిని సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న నాయకుడు అర్థ సుధాకర్ రెడ్డి అని కొనియాడారు.

# పెండింగ్ కేసులుత్వరగా పరిష్కరించాలి

## పోలీస్ కమిషనర్ సాయి చైతన్య






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యఅధికారులను ఆదేశించారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండింగ్కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులనుఆదేశించారు. పెండింగ్లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్ ) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గేవ్ కేసులలోఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ పూర్తిపారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీటు వరకు ప్రతి విషయాన్నికూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అని అన్నారు. పోక్సో, గ్రేవ్ పోక్సో, గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులోచార్జిషీటు దాఖలు చేయాలి అన్నారు. ప్రతీ అధికారికి సి.సి.టి.ఎన్.ఎస్ పై పూర్తిఅవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంటు తెలిసిఉండాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నకేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలుతీసుకోవాలని, పెండింగ్ కేసులవిషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా ఉన్న పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడుసమీక్షించడం వలన కేసుల సంఖ్య తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు పనిచేయాలనిఅన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రజలకు అందుబాటులో ఉంటూసమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. గ్రామపోలీస్ అధికారులు ( వి.పి.ఓ ) ప్రతీ రోజు గ్రామాన్ని సందర్శించి ప్రజలతోమమేకం మవుతు నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారాగ్రామాల్లో సి.సి కెమెరాల ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగం పై విద్యార్థులకుప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆన్ లైన్ మోసాలకు గురి అయినట్లయితే 1930 కాల్ చేసి లేదా ఎన్.సి.ఆర్.పి పోర్టల్ యందు ఫిర్యాదు నమోదు చేయాలనిఅన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డుప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సైన్ బోర్డులనుఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండే లింక్ రోడ్లకు స్పీడ్బ్రేకర్స్ వేయించడం రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధంగా చూడాలనిఅన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటిఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. అలాగేరోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతీ రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకన్ డ్రైవ్నిర్వహించి, ఓవర్ స్పీడ్, త్రిబుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపైప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలనివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించ కుండా చర్యలు తీసుకోవాలని దొంగతనాలుజరగకుండా పాత నేరస్థులు కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, ఇతరమాదక ద్రవ్యాల అక్రమ రవాణా క్రయవిక్రయాల పైన, జూదం, పి.డి.ఎస్. రైస్ అక్రమ రవాణా లాంటి వారిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిపిటెడుగా ఇలాంటి నేరాలకు పాల్పడే వారి పైపీడీ యాక్టు కోసం పంపాలని ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి(అడ్మిన్) బస్వారెడ్డి, నిజామాబాద్ ఎ.సి.పి రాజా వెంకట్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్, సి.ఐలు, ఎస్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు సకాలంలో టీకాలు ఇప్పించడం వల్ల గాలి కుంట వ్యాధిని నివారించవచ్చు!

## అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ,శిరీష !!





**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో గాలి కుంట వ్యాధిని నివారించడానికి టీకాలను పశువులకు శివంపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి పశు వులకు టీకాలు ఇస్తున్నారు. గాలి కుంట వ్యాధి మనిటర్ చేయడానికి వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుండి డాక్టర్ శిరీష అసిస్టెంట్ డైరెక్టర్,డాక్టర్ శిరీష రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులకు సకాలంలో టీకాలను ఇప్పించడం వల్ల గాలికుంట వ్యాధిని నివారించవచ్చు అని అన్నారు . గాలి కుంట వ్యాధి కార్యక్రమం ఈనెల 15వ తేదీ నుండి వచ్చే నెల నవంబర్ 14వ తేదీ వరకు జరుగుతుందని అన్నారు. అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి, వి ఎ కీర్తి, ఓ ఎస్ వెంకట్, పాల్గొన్నారు. అనంతరం చేన్నాపూర్ లో నిర్వహించిన గాలికుంట టీకల కార్యక్రమాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ శిరీష పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ, ప్రియాంక. వి ఏ భాగ్యలక్ష్మి, ఓ ఎస్,ఎల్లయ్య. ఆయా గ్రామాల పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబానికి పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ షాహీన్ నగర్ నివాసంలో నివాళి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జమాత్ ఉలెమా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్,కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్గా పనిచేసి, ముస్లిం మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం, అలాగే విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా హఫీజ్ అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు.జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షహీన్నగర్లో ఉన్న హఫీజ్ పీర్ షబ్బీర్ నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించి సంతాపం తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తో కలిసి జల్ పల్లి మున్సిపాలిటీలో షబ్బీర్ కుటుంబాన్ని పరామర్శించి. నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో కేఎల్ఆర్, సహా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన మాటేటి







**అక్షర విజేత ఖమ్మం:-** చాంబర్ ఆఫ్ కామర్స్ 2025 -28 కు 16 -11 -2025న జరగబోయే ఎన్నికలలో కురివెళ్ల ప్రవీణ్ కుమార్ %ః% గొడవర్తి శ్రీనివాసరావు ప్యానల్ నుండి సెంట్రల్ ఈసీ మెంబర్గా పోటీ చేస్తున్న మాటేటి కిరణ్ కుమార్ మంగళవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు .ఈ కార్యక్రమంలో కొప్పు నరేష్ ,చిన్ని కృష్ణారావు ,చెరుకూరి కృష్ణమూర్తి,గుర్రం,ఉమామహేశ్వరరావు , గొడవర్తి నాగేశ్వరరావు మరియు వారి పానల్ సభ్యులైనటువంటి కురువేల్ల ప్రవీణ్ , గొడవర్తి. శ్రీనివాస రావు , కాంతారావు ,తూము లక్ష్మీనారాయణ , బాదే రవి , పొట్ల రామనాథం , వంగవీటి హరీష్ ,నేరెళ్ల శేషగిరి , మేడపైన లింగయ్య వీరితోపాటు వారి కుటుంబ సభ్యులు మాటేటి రామారావు ,మాటేటి నాగేశ్వరావు ,మాటేటి రాకేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# పసునూటి అభిరామ్‌కు క్రీడా శాఖ మంత్రి శ్రీహరి సన్మానం

## రాష్ట్రస్థాయి సైక్లింగ్‌లో ప్రతిభ




**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన పసునూటి అభిరామ్ చిన్నతనం నుంచే చదువుతో పాటు ఆటల్లో ఆసక్తి చూపుతూ క్రీడా రంగంలో ప్రతిభ చాటుకుంటున్నాడు.ఇటీవల నిర్వహించిన సీఎం కప్ 2024 - 25లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా తరపున రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలోపాల్గొన్నందున మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణరావు, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సైక్లింగ్ క్రీడాకారుడు పసునూటి అభిరామ్ ను శాలువాతో సన్మానించారు. ప్రస్తుతం అభిరామ్ గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఆదర్శ మోడల్ పాఠశాలలో 9వ తరగతిలోవిద్యనభ్యసిస్తున్నాడు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.క్రీడా రంగంలో ప్రతిభ చూపుతున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వం పూర్తి స్థాయి ప్రోత్సాహం అందిస్తుందని, ఆర్థిక పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కవితలు బిజినెస్ పార్టర్లు

## నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సీఎం రేవంత్ రెడ్డి, కల్వకుంట్ల కవిత ఇద్దరూ ఒకటేనని, వారిద్దరు బిజినెస్ పార్ట్ నర్లని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. నగరంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ అరవింద్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు చదువుకుంటే కల్వకుంట్ల కుటుంబం సహించదని అన్నారు. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలను అణగదొక్కిందని అన్నారు. ఫీజు రియింబర్స్ మెంట్ విడుదలను కేసీఆర్ నిలిపేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయినా బకాయిలు విడుదల చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినప్పటికీ ఎందుకు ఆమోదించడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి అందజేసిన డాక్టర్ తుమ్మల యుగంధర్



**అక్షర విజేత ఖమ్మం:-** గత కొన్ని రోజుల నుంచి తలకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్న రఘునాధపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ కు చెందిన భూక్య ఉపేంద్ర ఎం ఓ సి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన ఎల్ ఓ సి అక్షరాల రెండు లక్షల యాభై వేల (2,50,000) రూపాయల నగదు చెక్కును వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు మంజూరైన నగదు చెక్కును బాధితురాలికి అందజేసిన తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్.బాధితురాలు చెక్కు అందజేసిన సందర్భంగా వారి ఇరువురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పోలీస్ స్టేషన్ రైటర్స్ కు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలో కొత్తగా పోలీస్ స్టేషన్స్ రైటర్స్ గా నియమితులైనటువంటి సిబ్బందికి వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సమగ్రంగా రికార్డుల నిర్వహణలో నైపుణ్యం పెంపొందించడం, పారదర్శకత, సమయపాలన పోలీసు వ్యవస్థ బలోపేతానికి ముఖ్యమైన అంశాలు అని తెలియజేశారు. ఈ శిక్షణలో పోలీస్ స్టేషన్ రైటర్స్‌కు కేసు దర్యాప్తు పత్రాలు, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్, సైబర్ క్రైమ్ రికార్డింగ్, రిపోర్టింగ్, ఆధునిక పోలీస్ డాక్యుమెంటేషన్ పద్ధతులపై, మార్గదర్శకాలు అందించబడతాయన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో పనిచేస్తున్న స్టేషన్ రైటర్స్ కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ పూర్తి అయిన తర్వాత సిబ్బంది పోలీస్ స్టేషన్ కు వెళ్లిన తదుపరి తమ పై అధికారులకు ఈ శిక్షణ గురించి క్షుణ్ణంగా తెలియజేసి సిబ్బంది పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదరులతో ఏవిధంగా ఉండాలో, కేసులు నమోదు అయితే ఏ విధంగా సత్వర చర్యలు తీసుకోవాలో కేసులలో శాస్త్ర సాంకేతిక పద్ధతులు ఏ విధంగా చేయాలో తెలియజేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ( అడ్మిన్ ) జి. బస్వారెడ్డి, పోలీసు శిక్షణ కేంద్రం ఏసిపి రాజశేఖర్, సీఐ శివరాం తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మాజీ సర్పంచ్ కిషన్ మృతి

## వీరోజ్ పల్లి గ్రామంలో విషాదం-తెలంగాణ ఉద్యమ కార్యకర్తకు నేతల సంతాపం.





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట మండలంలోని వీరోజి పల్లి గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకుడు కిష్టప్ప గారి కిషన్ (70) గుండెపోటుతో మంగళవారం కన్నుమూశారు. హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ దౌఖానాలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పోరాట దశలో కిషన్ చురుకైన పాత్ర పోషించారు. గ్రామాభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడు ముందుండే నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అందరితో కలిసిమెలిసి మెలిగే వ్యక్తిగా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న కిషన్ మృతి పట్ల గ్రామంలో దిగ్భ్రాంతి నెలకొంది. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ,మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, తదితరులు సంతాపం తెలిపారు.

**కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**

కిషన్ మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి హైదరాబాద్ లోని దవఖానకు చేరుకుని పార్టీవదేవానికి నివాళులు అర్పించారు .అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కిషన్ సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన మృతి బిఆర్ఎస్ పార్టీకి మండలానికి తీరనిలోటు అని భూపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# బోధన్, ఆర్మూర్ మున్సిపల్ పట్టణాలలో మాస్టర్ ప్లాన్ రూపకల్పన

## పక్షం రోజుల్లో వివరాలు సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అమృత్ 2.0లో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని బోధన్, ఆర్మూర్ మున్సిపల్ పట్టణాలలో ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపకల్పన విషయమై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధ్యక్షతన మంగళవారం నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో మొదటి కన్సల్టేటివ్ వర్క్‌షాప్ నిర్వహించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాలను మెరుగుపరుస్తూ, ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు మాస్టర్ ప్లాన్ దోహదపడుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సంబంధిత శాఖల అధికారులు నిర్ణీత నమూనాలో ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన వివరాలను పక్షం రోజుల లోపు సమర్పించాలని సూచించారు. ఇప్పటికే పై రెండు మున్సిపాలిటీలలో డ్రోన్ సర్వే పూర్తి చేశారని, ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల పరిశీలన ప్రక్రియ కూడా జరిపారని వెల్లడించారు. సంబంధిత శాఖలు అందించే వివరాలను క్రోడీకరిస్తూ, ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తారని, రానున్న 20 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రణాళిక రూపొందుతుందని తెలిపారు. ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరిగాక, దానిపై అన్ని వర్గాల వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, ఏవైనా అభ్యంతరాలు వస్తే, వాటిని పరిష్కరించి తుది మాస్టర్ ప్లాన్ రూపొందించి ఆమోదం నిమిత్తం ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నిజామాబాద్ నగర ముసాయిదా మాస్టర్ ప్లాన్ ను రూపొందించి ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపామని కలెక్టర్ గుర్తు చేశారు. కాగా, పట్టణాల భవిష్యత్ అభివృద్ధి, తాగునీటి సరఫరా మెరుగుదల, పార్కుల అభివృద్ధి వంటి వాటికి మాస్టర్ ప్లాన్ ఏవిధంగా ఉపకరిస్తుంది అనే అంశాలను అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ జాయింట్ డైరెక్టర్ రష్మీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ వర్క్ షాప్ లో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, బోధన్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్లు జాదవ్, రాజు, మున్సిపల్, రెవెన్యూ, ప్రజారోగ్యం, జిల్లా పరిశ్రమలు, జాతీయ రహదారులు, రోడ్లు- భవనాలు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మెప్మా, రైల్వే, ఆర్టీసీ, రవాణా, పోలీస్, టూరిజం, ట్రాన్స్ కో, విద్యా, వైద్యం, వ్యవసాయం, గనులు, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం మంత్రి వాకటి శ్రీహరి





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం కేంద్రంలో చేపలు పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర మత్స్య,పాడి,పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మంగళవారం గణపురం రిజర్వాయర్ లో 14 లక్షల 50 వేల సైజు గలిగిన 21 లక్షల 21 వేల రూపాయలు విలువైన చేప పిల్లలను నూరు శాతం సబ్సిడీపై భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్, మత్స్య సహకార సంఘాల చైర్మన్లు తదితరులతో కలిసి చెరువులో చేప పిల్లలు వదిలారు.ఈ సందర్భంగా గణపురం సెంటర్ లో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ భూపాలపల్లి శాసనసభ్యులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయక గెలిచిన రెండు సంవత్సరాలలో సుమారు 450 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. గత పాలకుల హయాంలో విధ్వంసం అయినరాష్ట్రంలో విద్యా, ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధకి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లులోపు విద్యుత్ తో పాటు పేదలకు సన్నబియ్యం, రైతులకు రుణమాఫీ, రైతుబరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ముదిరాజ్ సామాజిక వర్గానికి మొట్టమొదటిసారి మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు.చేపలు వ్యాపారం ద్వారా మత్స్యకారులు వ్యాపారులుగా ఎదగాలని తెలిపారు. మొబైల్ వాహనాలు ద్వారా చేపల విక్రయానికి 80 వాహనాలు మంజూరు చేసామని తెలిపారు. మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం 123 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి అజెండాతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ప్రజల సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. యువత మత్తు వదిలి గ్రౌండ్ బాట పట్టాలని జిల్లాలో క్రీడా మైదానాలు నిర్మాణానికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గణపురం చెరువులో 770 మంది మత్స్యకారులు సభ్యులు ఉన్నారని తెలిపారు. గత సంవత్సరం 7.50 లక్షలు చేప పిల్లలు పోయాల్సి ఉండగా లక్ష మాత్రమే పోసారని అవినీతి జరిగిందని, తాను శాసన సభలో కూడా ప్రస్తావించానని విచారణ నిర్వహించి బాధ్యులైన అధికారు లపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం 14.50.లక్షల చేప పిల్లలు పోసినట్లు తెలిపారు. 2000 మంది మత్స్యకారుల కుటుంబాలు ఉన్నాయని కుటుంబాలకు ఫంక్షన్ హాలు నిర్మించాలని మంత్రిని కోరగా తక్షణమే 50 లక్షల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 58,000 ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎ మత్స్య సహకార సంఘాల చైర్మన్లు రాజు, మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టప్ప, శ్రీదేవి, పిఏ సిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, జిల్లా మత్స్య శాఖ అధికారి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో ప్రజలకు లాభం లేదు

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

## షాద్‌నగర్ లో కవితకు కార్యకర్తల ఘన స్వాగతం



**అక్షర విజేత షాద్నగర్ :** పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటన కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 'జాగృతి జనంబాట' కార్యక్రమంలో పాల్గొనేందుకు మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్ సందర్శించడానికి వెళ్తున్న సందర్భంలో బెంగుళూరు హైదరాబాద్ జాతీయ రహదారి షాద్‌నగర్ వద్ద రంగారెడ్డి జిల్లా జాగృతి నియోజకవర్గ ఇంచార్జ్ చీమల రమేశ్ కురుమ, ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోళ శ్రీనివాస్,మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తపా తదితలతో కలిసి ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేఖర్లు అడిగిన ప్రశ్నలకు జవాబుగా తెలంగాణలో జరుగుతున్న జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల గెలుపు ఓటముల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమిలేదన్నారు. జాగృతి ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ఈ యాత్రను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కేవలం ఉచిత బస్సులు మాత్రమే ఇచ్చి మిగతా ముఖ్యమైన హామీలు పింఛన్లు ఇండ్లు తదితర అంశాల విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని కవిత విమర్శించారు. ప్రజలను మేల్కొల్పి వారిలో చైతన్యం తెచ్చే విధంగా తన పర్యటనలు కొనసాగుతాయని ఆమె సందర్భంగా తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కు సంబంధించి జరుగుతున్న నిర్లక్ష్యం పై నిలదీసేందుకు తమ పోరాటాలు కొనసాగుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యధర్శి రాం కోటీ, రాష్ట్ర యంబిసి అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ, అందుగుల సత్యనారాయణ,ఉదయ బాను షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు మహేష్, కేశంపేట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య,కొత్తూరు కుమార్ మండల అధ్యక్షుడు వీరయ్య, చౌదర్ పల్లి మండల అధ్యక్షుడు అంజీ కురమ , పరూక్ నగర్ మండల అధ్యక్షుడు మల్లేశ్,నరేందర్ గోపు వర్ష జాగృతి శ్రేణులు, మహిళలు మంగళ హరతులతో ఘన స్వాగతం పలికారు..

# షబ్బీర్ కుటుంబానికి పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ షాహీన్ నగర్ నివాసంలో నివాళి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జమాత్ ఉలెమా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ మౌలానా హాఫీజ్ పీర్ షబ్బీర్,కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్‌గా పనిచేసి, ముస్లిం మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం, అలాగే విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా హాఫీజ్ అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు.జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షహీన్‌నగర్‌లో ఉన్న హాఫీజ్ పీర్ షబ్బీర్ నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించి సంతాపం తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తో కలిసి జల్ పల్లి మున్సిపాలిటీలో షబ్బీర్ కుటుంబాన్ని పరామర్శించి. నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో కేఎల్ఆర్, సహా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# రామాలయ అభివృద్ధికి నగదు అందుజేత



**అక్షర విజేత, గణపురం :** గణపురం: మండల కేంద్రంలోని కాకతీయుల కాలం నాటి గణపురం శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రతిష్ఠాపన మహోత్సవ ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి.వచ్చే నెల నవంబర్ 14, 15, 16 తేదీల్లో జరగనున్న కళ్యాణోత్సవం, గణపతి, శివలింగ, నవగ్రహ, అష్టబలిపీఠ కుంభాభిషేకాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం గణపురం మాజీ ఎంపీటీసీ దుగ్యాల సుమతి దేవేందర్ రావు దంపతులు ఆలయ అభివృద్ధికి రూ.10 వెల 516 విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కు నగదుగా అందజేశారు.అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, భటిక స్వామి, బూర రాజగోపాల్ గౌడ్, మాదాసు మొగిలి గౌడ్, మాదాసు అర్జున గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, మోటపోతుల రాజన్న గౌడ్, గోరంటల రాజన్నగుప్త తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసూర్యాగిరిల్లమ్మ టెంపుల్ నూతన ఆలయ కమిటీ లో అన్ని వర్గాలకు అవకాశం

## మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామంలో కొలువుదీరిన శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ గుడి పాలక వర్గం ఆలయ విశిష్టత, అభివృద్ధి పెరిగేలా చూడాలి: సామాజిక ధృక్పథంతో అన్ని వర్గాల వారికి ఆలయ కమిటీలో ప్రాధాన్యత కల్పించామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మతల్లి ఆలయ కమిటీ పాలకవర్గం ఇవాళ కొలువుదీరింది. గుడి శాశ్వత చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం సహా ఆరుగురు కమిటి సభ్యులు గొనేమోని బాలరాజ్, తొండేటి గోవర్ధన్ రెడ్డి, పటోళ్ల అర్జున్, ఎరుకల శ్రీలత, మద్దుల చంద్రశేఖర్ రెడ్డి, కొటగళ్ల పల్లవి బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేఎల్ఆర్.పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయానికి మంచి పేరు, అభివృద్ధి, ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిజాయితీ, దైవభక్తితో పని చేసి ప్రతీ భక్తుడికి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనభాగ్యం కలిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ రావు, దేవాదాయశాఖ అధికారి ప్రణీత్ సహా డైరెక్టర్ల కుటుంబసభ్యులు, కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు.

# కోటగుళ్ళ లో జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యుల పూజలు





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మంగళవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె తల్లి,దండ్రులు కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టతను వారికి వివరించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎస్పీ కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

రైతులుదళారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేష్ గౌడ్

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని గ్రామాలలో పాములపర్తి భవనందాపూర్ దామరకుంట,మర్కూక్ మండల కేంద్రంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ సరిత సిద్దిపేట జిల్లా ఉపా అధ్యక్షుడు బబ్బూరి మల్లేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనుకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బబ్బూరి మల్లేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు దళారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.అదేవిధంగా పంట చేతికి రాకముందే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయం అని అన్నారు.గత ప్రభుత్వంలో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని రైతులను ఇబ్బంది పెట్టారని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుల ఖాతాలో కొనుగోలు చేసిన వారం పది రోజులలో రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని అన్నారు.రైతులు తేమ శాతం సరిగా ఉండేటట్టు చూసుకొని బ్యాగులలో ధాన్యాన్ని నింపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మునీరా బేగం,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ర్యాకం యాదగిరి పత్తి నర్సింలు,శంకర్,మర్కూక్ గ్రామ శాఖ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,కృష్ణ, ప్రభు,కుమార్,పత్తి శంకర్ బాలరాజు,బాల నరసింహులు ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం,నందు,ఆంజనేయులు, కుమార్,రాజు,పరమేష్,అమాలి సంఘ సభ్యులు,నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నగరానికి కనీస మౌలిక వసతులు కల్పించలేని ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్









జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో అర్బన్ ఎమ్మెల్యే

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో "ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్" పాలనగా మారిందని, గత రెండేళ్లలో హైదరాబాద్ నగరానికి కనీస మౌలిక వసతులకైనా నిధులు కేటాయించలేకపోవడం వైఫల్యానికి నిదర్శనమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ధ్వజమెత్తారు. మంగళవారం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ రాష్ట్రీ అధ్యక్షులు రామచంద్ర రావు తో కలిసి ఎర్రగడ్డ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గంలో జూబ్లీహిల్స్ ప్రాంతం నుండి బీజేపీకి 25,000 ఓట్ల మెజారిటీ రావడం ప్రజల నమ్మకానికి నిదర్శనం అన్నారు. అదే విశ్వాసంతో ఈ అసెంబ్లీ ఉపఎన్నికలో కూడా ప్రజలు బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఆశీర్వదిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. గడచిన 23 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం "ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్" పాలనగా మారిందని ధన్‌పాల్ సూర్యనారాయణ విమర్శించారు. రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఇందిరమ్మ ఇండ్లు ఒక్కటీ అమలు కాలేదని, రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని అన్నారు. హైదరాబాద్ నగరానికి కనీస మౌలిక వసతులకైనా నిధులు కేటాయించలేకపోవడం రేవంత్ రెడ్డి పాలన వైఫల్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. చిన్న వర్షానికే రోడ్లు మునిగిపోతున్నాయని, ప్రజల సమస్యలపై ప్రభుత్వం ఎటువంటి శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. 2014%-%2023 మధ్య బీఆర్ఎస్ కుటుంబరాజకీయం, అవినీతి, భూస్కాంలతో ప్రజలను విసిగించిందని, ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని తెలిపారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ప్రజలు తిరస్కరించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ మాత్రమే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపగల పార్టీ అని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో హైదరాబాద్‌కు కేంద్ర నిధులు, పథకాల ద్వారా అనేక ప్రయోజనాలు అందాయని చెప్పారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడు కావాలని, లంకల దీపక్ రెడ్డి ప్రజల మధ్య ఉండే నాయకుడు అని పేర్కొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యమా..! అధికారుల నిర్లక్ష్యమా రైతులకు శాపమే

బోనస్ ఆశ చూపి రైతులకు టోకరా

యాసంగి బోనస్ పడేదాకా ఐకెపీలను ఆపాలని డిమాండ్



**అక్షర విజేత గరిడేపల్లి :** యాసంగి బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో తక్షణమే జమ చేసి, ఖరీఫ్ వడ్ల కొనుగోలును ప్రారంభించాలని కౌలు రైతు త్రిపురం లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం క్వింటాల్ ధాన్యానికి ?500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు యాసంగి రైతులకు ఆ బోనస్ అందలేదని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యమా, లేక అధికారుల నిర్లక్ష్యమా అన్న సందేహం రైతుల్లో నెలకొంది అని వ్యాఖ్యానించారు. "ముందు ఒక మాట, వెనక మరో మాట చెప్పడం సరైంది కాదు," అని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ కొనుగోలు ప్రారంభించే ముందు యాసంగి బోనస్ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు సన్న రకం దాన్యం వేయడం వలన అధిక పెట్టుబడి వెచ్చిస్తున్నారని, బోనస్ ఆలస్యమవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే బోనస్ విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బొబ్బ రాంరెడ్డి, కాకునూరీ కృష్ణారెడ్డి, నవీన్ రెడ్డి, సైదిరెడ్డి, అప్పిరెడ్డి, భాస్కర్, సైదులు, సైదా, కృష్ణారెడ్డి, నాగలక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# రాధిక చౌరస్తాలో ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

500 మంది విద్యార్థులతో పెద్ద ఎత్తున మానవహారం..

చుట్టుపక్కల వివిధ స్టేషన్ల సిఐలు ఎస్సైలు మల్కాజ్గిరి జోన్ అధికారులు పాల్గొన్నారు..






**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం సిఐలు ఎస్సైలురాచకొండ కమిషనరేట్, మల్కాజ్గిరి జోన్, కుషాయగూడా డివిజన్ పరిధిలోని, రాధిక చౌరస్తా వద్ద, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ రాధిక చౌరస్తాలో ఘనంగా పోలీస్ బాబు(ఐపీఎస్) ఆదేశాల మేరకు, పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా, పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించి, పోలీసు అమరవీరుల, ఆత్మకు నివాళు లర్పించిన పోలీసులు.ఈ కార్యక్రమంలో, మల్కాజ్గిరి జోన్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ ఏసీపీ, వెంకటరెడ్డి, పాల్గొని సుమారుగా 500 మందితో, మానవహారం నిర్వహించి పోలీస్ అమరవీరుల వారోత్సవాలను జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలో, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకటరెడ్డిల తో పాటు, జవహర్ నగర్ పోలీస్ ఆఫ్ ఇన్స్పెక్టర్, సైదయ్య, కుషాయిగూడ, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కీసర ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, చర్లపల్లి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నేరేడ్ మెట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ లు, కుషాయిగూడ డివిజన్ పరిధిలోని, ఐదు పోలీస్ స్టేషన్ల కు సంబంధించిన, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, పలు స్కూళ్ల, విద్యార్థిని విద్యార్థులు, పలు సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయప్రదం చేశారు.

# మరిపెడ నూతన ఎస్సైగా వీరభద్ర రావు బాధ్యతలు స్వీకరణ




**అక్షర విజేత మరిపెడ:** మరిపెడ నూతన ఎస్ఐ గా వీరభద్ర రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని, శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శ్రీనన్న) జన్మదిన వేడుకలు





**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి జనహృదయనేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి శ్రీనన్న జన్మదిన వేడుకలు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీనన్న అభిమానుల ఆధ్వర్యంలో ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున గ్రామీణ పట్టణ ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు అన్నదాన కార్యక్రమాలు బర్త్డే కేక్ కటింగ్ లు ర్యాలీలు నిర్వహించి శ్రీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మరియు పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ శ్రీనన్న అభిమానులు కార్యకర్తలు నాయకులు మాట్లాడుతూ నాడు పార్లమెంటు సభ్యుడిగా నేడు రాష్ట్ర మంత్రిగా పొంగులేటి శ్రీనన్న ప్రజల కష్ట సుఖాలలో పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ లక్షలాది కుటుంబాలలో వెలుగులు నింపారని తెలిపారు పొంగులేటి శ్రీనన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా మరియు రాష్ట్ర అభివృద్ధికి రాహుల్ గాంధీ. సూచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని నాయకులు తెలిపారు పొంగులేటి శ్రీనన్న అనే పదం ప్రజాసేవకు ప్రేమ ఆప్యాయతలకు మారుపేరుగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు నూరేళ్ల ఆయురారోగ్యాలతో పొంగులేటి శ్రీనన్న మరింత ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.

# మరో రోజు దిశ సమావేశం నిర్వహణ

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి.

ఖమ్మం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించి

కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించిన ఎంపి.









**అక్షర విజేత ఖమ్మం:-** దిశ సమావేశం మరో రోజు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలు, పౌర సరఫరాల శాఖపై గత దిశ సమావేశం లో తీసుకున్న నిర్ణయాల అమలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరో రోజు దిశ సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు: ఆర్డీవో జయచంద్ర రెడ్డి





**అక్షర విజేత మాసాయిపేట :** ఈరోజు మెదక్ జిల్లా మాసాయిపేట మండలం లోని రైతు వేదికలో రెవెన్యూ , అగ్రికల్చర్ ఉద్యోగులు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి లతో తూప్రాన్ ఆర్డీఓ జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రంలో ఎప్పటికప్పుడు రైతుల సమస్యలు పూర్తి కావాలి.తరచూ సూచనలు, ప్రభుత్వ పథకాల వివరాలు, రైతులకు అవగాహన కల్పించడంపై వేదికల్లో చర్చించడం జరిగింది. రైతులు ఎలాంటి ధర్నాలు చేయకుండా చూసుకోవాలని అధికారులకు తెలియ చేశారు. మీట్టింగ్‌లో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, విత్తన కంపెనీల మోసాలు, దళారులపై జాగ్రత్తలు, రైతులకు మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సేవలు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ జ్ఞాన జ్యోతి, డిప్యూటీ తహసిల్దార్ వసంత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ధన్సింగ్, పిఎసిఎస్ చైర్మన్ ఊదండపురం నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య.





**అక్షర విజేత:ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం లో రిజిస్టర్లను పరిశీలించారు. గ్రంథాలయానికి రోజు ఎంత మంది వస్తున్నారని, బుక్స్ అందుబాటులో ఉన్నాయా లేదా అని గ్రంథాలయ సిబ్బందిని వకాబు చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా నిరుద్యోగులు స్టడీ కోచింగ్ కు, ప్రిపేర్ అయ్యేవారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, ఇక్కడే చదువుకునే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. అనంతరం ఆయనకు గ్రంథాలయ సిబ్బంది, నాయకులు, శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, అనుపట్ల సంజీవ్, గట్టు అశోక్, రమేష్, యువ నాయకులు యండి సద్దాం, లైబ్రరీయన్ శ్రీకాంత్, మరియు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు సౌకర్యంగా సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

సావనపెల్లి రాకేష్




**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో మంగళవారం సామాజిక ఉద్యమ కారుడు ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతన మూత్రశాలలు నిర్మించే స్థలం సరైందికాదన్నారు, వ్యాపారాలకు సంబందించిన దుకాణాలు, మహనీయుల విగ్రహాలు ఉన్నాయి,బస్టాండ్ కూడలి మధ్యలో మూత్రశాలలు నిర్మాణం చేపడితే ఉపయోగంకంటే ఇబ్బందులే ఎక్కువ ఉంటాయని అన్నారు వివిధ గ్రామాల నుండి వచ్చి పోయే ప్రయాణికులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతారని అన్నారు, ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ప్రక్కన లేదా వెనుక భాగంలో నిర్మాణం చేపట్టే విదంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ లేనియెడల ప్రయాణికులకు మహిళలకు సౌకర్యం లేకుండా నిర్మాణం చేపడితే పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు.

# గ్రామస్తుల ఒప్పందం మేరకే ఆలయాన్ని కాపాడుకుందాం

దేవాలయం అందరికీ ఉపయోగకరమైనది

కంపెనీ ప్రతినిధి చిట్టం మల్లారెడ్డి







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామస్తుల ఒప్పందం మేరకే ఆలయాన్ని పరిరక్షిద్దామని కంపెనీ ప్రతినిధి చిట్టం మల్లారెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామస్తులు మైసమ్మ దేవాలయం గురించి ఆందోళన చెందుతున్న దృష్ట మంగళవారం కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి టీజీఐఐసీ యాజమాన్య బృందం సందర్శించగా జిల్లా బిజెపి నాయకులు రాజశేఖర్ రెడ్డి, మోమిన్ పెట్ సిఐ వెంకట్, ఆధ్వర్యంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి విచారించగా గ్రామస్తుల అభిప్రాయాలు కంపెనీ ప్రతినిధుల అభిప్రాయాలు సేకరించగా దేవాలయానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా రోడ్డు నిర్మాణ పనులను చేసుకుంటామని కంపెనీ ప్రతినిధులు మాటివ్వడంతో ఎంకతల గ్రామ రైతులు శాంతించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి చిట్టం మల్లారెడ్డి మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణ కోసం కట్టుబడి ఉన్నామని దేవాలయం అడ్డువచ్చిన దానిని రక్షించి నిర్మాణ పనులు కొనసాగిస్తామని దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు. దీనితో ఎన్కతల గ్రామస్తులు శాంతించి వెళ్ళిపోయారు.

# కిమ్స్ ఆస్పత్రిలో డోజీ హెల్త్ ఏఐ పరికరం ప్రారంభం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** డోజీ హెల్త్ ఏ ఐ అవుట్ డోర్ ఐసియు గా పని చేస్తుందని కిమ్స్ వైద్యులు తెలిపారు. రోగి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునేందుకు సరియైన సమయంలో వైద్య సేవలు అందించేందుకు ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. అవుట్ డోర్ వార్డులో ఈ ఒక్క పరికరం ద్వారా సుమారు 80 మంది రోగుల ఆరోగ్య పరిస్థితిని ఈ పరికరం ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఏ ఐ సాంకేతిక పరిజ్ఞానంతో పని చేస్తున్న ఈ పరికరం రోగి యొక్క హార్ట్ బీట్ బ్లడ్ ప్రెషర్, లివర్,ఆక్సిజన్ లెవెల్స్ ను ఎప్పటికప్పుడు తెలియజేస్తుందన్నారు. దీని ద్వారా వైద్యులు, అటు స్టాఫ్ నర్స్ త్వరితగతిన రోగికి వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. వైద్యరంగంలో ఏఐ సేవలు విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరికరాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు డోజీ జోనల్ సేల్స్ మేనేజర్ మహమ్మద్ సదత్ అలీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ వైద్యులు డోజీ సంస్థ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ సిబ్బందికి ఉత్తమ సేవా పతకాలు

పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో చూపిన సేవా మనోభావం ప్రశంసనీయమైందని, మీ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పథకాలను అందించడం అభిందనీయమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హల్ యందు నిజామాబాద్ పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికీ ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ మహెూన్నత సేవా పథకం, పోలీస్ ఉత్తమ సేవ పథకాలు, పోలీసు సేవ పథకాలు, అతి ఉత్కృష్ట సేవ, ఉత్కృష్ట సేవా పథకాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ సిబ్బంది వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తిస్తున్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో చూపిన సేవా మనోభావం ప్రశంసనీయమైందని, మీ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో పథకాలకు ఎంపిక చేసి పంపడం జరిగిందని తెలిపారు. ఈ రోజు మీ కృషిని గుర్తించి పతకాలు అందజేయడం నాకు ఎంతో గర్వకారణని, ఈ పతకాలు కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదని, ఇది మీ సేవా స్పూర్తికి, కష్టపడి పనిచేసే నిబద్ధతకు ప్రతీక అని, మీ అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజాసేవలో మరింత ప్రతిభ చూపాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ (ఏఆర్) శ్రీ రామ్ చందర్ రావు తో పాటు పతకాలు పొందిన పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మాజీ సర్పంచ్ శ్రీశైలం దేవస్థానం బోర్డు డైరెక్టరుగా ఎన్నికైన సందర్భంగా ఆత్మీయ సన్మానం....



**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** దేవరకొండ వాస్తవ్యులు పద్మశాలి కులభాందవులు చిలివేరు కాశీనాథ్ దేవరకొండ మాజీ సర్పంచ్, లాయర్, పద్మశాలి అన్న సత్రాల ప్రధాత శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం బోర్డు సభ్యులుగా తెలంగాణ నుండి నియమించబడిన సందర్భంగా మంగళవారం స్థానిక శ్రీ భక్త మార్కెండేయ దేవస్థానం కార్యావర్గం అధ్యక్షులు వనం జగదీశ్వర్, కార్యదర్శి మసన మనీదీప్ కార్యవర్గ సభ్యులు దంపతులకు ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేసి శాలువ, మెమంటో అందజేసి సన్మానించిన్నారు. ఈ సందర్భంగా దేవరకొండ పద్మశాలి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు చిలివేరు కాశీనాథ్ -గీత దంపతులను శాలువతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ పెన్షనర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, సభ్యులు వనం చంద్రమౌళి, రావిరాల వీరయ్య, గంజి కృష్ణయ్య, యాశాల పాండరయ్య,మాకం చంద్రమౌళి మరియు కుటుంబ సభ్యులు పాలుగోన్నారు.

# బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఈ నెల 29న హలో విద్యార్థి చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలి.....



**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడి బిఆర్ఎస్వీ నియోజకవర్గ అద్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఈ నెల 29న హలో విద్యార్థి చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలి అని బిఆర్ఎస్వీ నియోజకవర్గ అద్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ కోరారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఒక వైపు గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తు మరొ వైపు ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్ ఇయ్యాక దాదాపు 23 నెలలు డిగ్రీ పూర్తి అయినా విద్యార్థులు పై చదులకు పోవడానికి తీసి %ుజ% లు ఇయ్యకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుంది అని ఆయన తెలిపారు.23 నెలలు నుంచి విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో ఉన్నాయి అని ఆయన తెలిపారు.విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ రాకపోవడం వల్ల, పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన చెప్పారు.విదేశీ విద్యను అభ్యసిస్తునటువంటి అంబేద్కర్ స్కాలర్ షిప్ ఎస్సీ ఎస్టీ బీసీ జ్యోతిరావు పూలే స్కాలర్ షిప్, మైనారిటీ విద్యార్థులకి గత మూడు సంవత్సరల నుండి పెండింగ్ లో ఉన్నటువంటి 350 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు చేసిన తమ మంత్రులకు బిల్లులు క్లియర్ చెసింది కానీ విద్యాసంస్థ యాజమాన్యం లకు మాత్రం ఫీజురీయింబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేకపోయారు అని ఆయన ఆరోపించారు.పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసె వరకు బిఆర్ఎస్వీ తరుపున పోరాటం ఆగదు అని ఆయన అన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న 8150కోట్ల ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బిసిరిజర్వేషన్లకు వ్యతిరేకంగా రాస్తున్న ఆంధ్రజ్యోతి దినపత్రిక దగ్ధం

తెలంగాణ ప్రాంతంలో ఆంధ్రజ్యోతి దినపత్రికను ఎత్తివేయాలి

తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు తుపాతి బిక్షపతి



**అక్షర విజేత గజ్వేల్ :** బీసీ రిజర్వేషన్ల పోరాటంపై ఆంధ్రజ్యోతి దినపత్రిక తప్పుడు కథనాలు రాస్తూ ఉద్యమాన్ని అణచివేయాలనే ప్రయత్నం చేస్తున్నాడని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు తుపాతి బిక్షపతి ఘాటుగా విమర్శించారు . సిద్ధిపేట జిల్లా గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బి సి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా రాస్తున్న ఆంధ్రజ్యోతి దినపత్రికలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం పట్ల తప్పుడు రాతలు రాస్తూ తెలంగాణ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బతీశారని ప్రస్తుతం ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం కోసం 42% రిజర్వేషన్ల కోసం పోరాటాన్ని ప్రారంభిస్తే పోరాటంపై అక్కసుతో తన దినపత్రిక ద్వారా తప్పుడు రాతలు రాస్తూ ప్రజల మనోభావాలు దెబ్బతీస్తున్నాడని ఇలాంటి తప్పుడు రాతలు రాస్తున్న దినపత్రిక యాజమాన్యానికి హెచ్చరిస్తున్నామని తెలంగాణ ప్రాంతంలో ఆంధ్రజ్యోతి దినపత్రికను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం బాధ్యులు ఇమాంపూర్ యాదగిరి గౌడ్ గజ్వేల్ నర్సింగ్,ఇంద్ర గౌడ్,గాలంక స్వామి,అనిల్ ,పుట్ట బబ్బులు, ముత్యాలు,స్వామి,పుట్ట రమేష్ ,శ్రీనివాస్ సందీప్ రెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన కెసిఆర్



**అక్షర విజేత గజ్వేల్ :** మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రోజున మృతి చెందారు. సత్యనారాయణ రావు పార్థివ దేహాన్ని సందర్శనార్థం ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుండి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కోకాపేట లోని హరీష్ రావు నివాసానికి చేరుకొని భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడే ఉన్న హరీష్ రావు కుటుంబ సభ్యులను, తమ సోదరీమణులను ఓదార్చి అంతక్రియల్లో పాల్గొన్నారు.

# రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు అక్షర విజేత :** నిరుపేదలకు ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన పలోత్ రఘు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేయగా.. రెండు లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సాయం మంజూరు అయింది. ఈ మేరకు రఘు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేశారు.

# బి ఎం సి నూతన కమిటీ అధ్యక్షుడిగా ఆవుల నరేష్

గ్రామాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలి





అక్షర విజేత,ములుగు ప్రతినిది : ఏటూర్ నాగారం మండల కేంద్రంలో మంగళ వారం రోజున బి ఎం సి బయోడైవర్సిటీ మేనేజ్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని సమస్యలపై చర్చించేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాగునీటి సమస్య, శానిటేషన్, రోడ్డు మరమ్మత్తులు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారూ అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు, గా ఆవుల నరేష్. ఉపాధ్యక్షులుగా మాచర్ల శ్రీనివాస్. కార్యదర్శిగా గొల్లపల్లి అంజలి. కమిటీ సభ్యులుగా సంపూర్ణ అన్నపూర్ణ .ఉషారాణి. ముత్తయ్య. లను సభ్యులు, గ్రామ పెద్దలు స్థానిక ప్రజలు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.సమావేశంలో గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని నిర్ణయించారు.అదే విధంగా పర్యావరణ పరిరక్షణ, శుభ్రతా కార్యక్రమాలు, చెట్లు నాటే కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సభ్యులు సూచించారు.పాల శీతల కేంద్రానికి మరమ్మత్తులు. కావాల్సిన ఫర్నిచర్ భవనం కు పెయింటింగ్ కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలోసభ్యుల తాంపల్లి కుమారి, సి.కె.కళ, చింతలపల్లి గ్రామాల ప్రతినిధులు, గాంధీనగర్ ఇతర ప్రాంతాల సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

# బీరంగూడ గుట్టపై అయ్యప్ప స్వామి దేవాలయం

స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**అమీన్పూర్ అక్షర విజేత పటాన్చెరు :** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గుట్టపైన అతి త్వరలో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డిలతో ఆలయం నిర్మించ తలపెట్టిన బీరంగూడ గుట్టను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, అయ్యప్ప స్వామి భక్తుల విజ్ఞప్తుల మేరకు బీరంగూడ గుట్టపై వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నామని తెలిపారు. విశాలమైన విస్తీర్ణంలో, అన్ని రకాల వసతులతో ఆలయాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్,

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

కమలాపూర్ సిఐ ఈ హరికృష్ణ





**అక్షర విజేత,కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో కమలాపూర్ మండల సిఐ ఈ హరికృష్ణ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలపై వెళు న్న వారిని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి వారి వాహనాల యొక్క పేపర్లు సరిగ్గా ఉన్నాయా లేదా అని చెక్ చేసారు. ఈ సందర్భంగా సీఐ హరికృష్ణ మాట్లాడుతూ వాహనాలపై వెళ్తున్న వారు తప్పకుండా హెల్మెట్ ధరించి వారి యొక్క వాహనాలకు సంబంధించిన పేపర్లను వారి దగ్గర పెట్టుకోవాలని అలాగే ట్రాఫిక్ రూల్స్ పాటించి వారి ప్రాణాలను కాపాడుకోవాలని అయన అన్నారు. ట్రాఫిక్ రూల్స్ నియమ నిబంధనలు పాటించిన వారు చట్టపరంగా శిక్షార్హులు అవుతారని ఆయన అన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలంలో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం



**తుర్కపల్లి అక్షర విజేత :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తుర్కపల్లి మండలంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ముల్కలపల్లి, పెద్దతండ, అలాగే ఐకేపీ ఆధ్వర్యంలో తుర్కపల్లి, వెంకటాపురం, దత్తాయపల్లి, ఇబ్రహీంపురం, గంధమల్ల, వాసాలమర్రి, పల్లెపహాడ్, చిన్న లక్ష్మాపురం గ్రామాల్లో కొత్తగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ పంటలను విక్రయించి న్యాయమైన ధర పొందాలని, దళారులతో మోసపోవద్దని సూచించారు. రైతులకు మద్దతుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్, డైరెక్టర్ పట్టు నాయక్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ముత్యాలు, మాజీ ఎంపీటీసీలు సంతోష్ భాస్కర్ రెడ్డి, వనజ హనుమంత్ రెడ్డి, రాగుల శ్రీనివాస్ ఉదయ్ రెడ్డి ఎరుకల వెంకటేష్ గౌడ్ వాసుదేవ రెడ్డి మహేష్ కిష్టారెడ్డి దశరథమండల వ్యవసాయ అధికారి శ్రీ ఉమా, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, పిఏసిఎస్ సీఈవోలు నారా రమేష్, బోరెడ్డి జనార్దన్ రెడ్డి, ఏపిఎం రమణ, మండల సమైక్య అధ్యక్షురాలు, సీసీలు, గ్రామ సంఘ బంధం అధ్యక్షులు, విబికేలు, గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ పార్టీల నాయకులు, కొనుగోలు కేంద్రాల ఇన్ఛార్జులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆకతాయిల వేధింపులు.. మౌనం వీడండి!

పాలంపేట పాఠశాలలో షీ టీం అవగాహన సదస్సు




**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప):-** మహిళలు, విద్యార్థినులను ఆకతాయిలు వేధిస్తే ఏమాత్రం మౌనంగా ఉండవద్దని, భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని షీ టీం సబ్ ఇన్స్పెక్టర్ మౌనిక పిలుపునిచ్చారు.వెంకటాపూర్ మండలం, పాలంపేటలోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ ఆవరణలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ మౌనిక, విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు.పాఠశాలకు, కళాశాలకు వచ్చే విద్యార్థినులను లేదా బహిరంగ ప్రదేశాల్లో మహిళలను ఎవరైనా ఆకతాయిలు మాటలతో వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులకు గురిచేసినా సహించవద్దని ఆమె గట్టిగా సూచించారు. "వేధింపులు ఎదురైనప్పుడు మీరు మౌనంగా ఉంటే, అది ఆకతాయిలకు మరింత ధైర్యాన్ని ఇస్తుంది. మీ భద్రత మా బాధ్యత. నిర్భయంగా షీ టీంను ఆశ్రయించండి," అని ఆమె భరోసా ఇచ్చారు.వేధింపులకు గురైతే తక్షణమే 87125 76528 నంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఆమె విద్యార్థులకు తెలిపారు. ఈ సదస్సులో కేవలం షీ టీం సేవలపైనే కాకుండా, పలు ఇతర ముఖ్యమైన అంశాలపైనా అవగాహన కల్పించారు: డయల్ 100: ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు తక్షణ పోలీసు సహాయం కోసం డయల్ 100 సేవలను ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. సైబర్ క్రైమ్: ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా వేధింపులు, ఫోటో మార్ఫింగ్ వంటి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. టీ-సేఫ్ యాప్: మహిళల భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'టీ-సేఫ్' యాప్ ప్రయోజనాలను, దానిని ఎలా ఉపయోగించాలో తెలియజేశారు. బాల్య వివాహాలు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలను, సామాజిక నష్టాలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మౌనికతో పాటు మహిళా కానిస్టేబుళ్లు చైతన్య, నవ్య, యశోద, ఆలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు ను పరామర్శించిన రెడ్డి సంఘము అధ్యక్షుడు కూనం హరిప్రసాద్ రెడ్డి





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావుకు రెడ్డీస్ సంగం అధ్యక్షులు కూనం హరిప్రసాద్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతి తో వారి కుటుంబంలో, ఇటు బీ ఆర్ ఎస్ లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయని ఆయన తెలిపారు. విషయం తెలిసిన వెంటనే కూనం హరిప్రసాద్ రెడ్డి నేరుగా కోకా పేట లోని హరీష్ రావు ఇంటికి వెల్లి సత్యనారాయణ రావు పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం హరీష్ రావు కు ధైర్యం చెప్పారు.

# ధాన్యం కొనుగోళ్లకు స్థలం కేటాయించాలని బొమ్మనపల్లి లో రైతుల ధర్నా



**అక్షర విజేత:చిగురుమామిడి :** ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లకు స్థలం కేటాయించాలని మంగళవారం చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి లో రైతులు రాస్తారోకో, ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 685 లో స్థలం ఉందని దానిని కేటాయించాలని కోరారు. గతంలో కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ కు కూడా వినతి పత్రం ఇచ్చినట్లు వారు తెలిపారు.గ్రామంలో కొనుగోళ్ల కోసం ఎక్కడా భూమి లేదని, తాము ప్రతిపాదించిన స్థలాన్ని కేటాయిస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు.ధర్నాకు తహసీల్దార్ ముద్దసాని రమేష్ స్పందించి ఇరిగేషన్ ఏ.ఈ తో కలిసి ఐకెపి కోసం ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారులకు రిపోర్ట్ అందజేస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో బొమ్మనపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు

# 4 ట్రిలియన్ డాలర్లు ఆవిరి.. అమెరికా మార్కెట్ కుదేలు



ట్రంప్ ఇచ్చిన షాక్తో ఇన్వెస్టర్లు భయపడ్డారు. దీంతో వాళు మార్కెట్ షేర్లను అమ్మేసుకున్నారు. సోమవారం వాల్ స్ట్రీట్లో సుమారు నాలుగు ట్రిలియన్ల డాలర్ల నష్టం జరిగింది. యూఎస్ స్టాక్ మార్కెట్ల నుంచి 4 ట్రిలియన్ డాలర్లు ఆవిరైపోయాయి. ట్రంప్ ఆర్థిక విధానాల వల్ల మార్కెట్లు షేక్ అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వాల్ స్ట్రీట్కు చెందిన అన్ని ప్రధాన ఇండెక్స్లు సోమవారం ట్రేడింగ్లో వడిదిడుకులు ఎదుర్కొన్నాయి. డౌ, ఎస్ అండ్ పీ 500, నాక్డాక్ మార్కెట్లు .. తీవ్ర వత్తిడికి లోనయ్యాయి. డౌ ఇండెక్స్ ట్రేడింగ్లో సుమారు 890 పాయింట్లు తక్కువ వద్ద ముగిసింది. ఇక ఎస్ అండ్ పీ 500.. 2.7 శాతం తక్కువ ట్రేడ్ అయ్యింది. టెకీ కంపెనీలు ఉండే నాస్డాక్ 4 శాతం నష్టపోయినట్లు తెలుస్తోంది. నవంబర్లో దేశాధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి అమెరికా మార్కెట్లు డౌన్ అవుతూనే వస్తున్నాయి.

# రోడ్డు చూస్తే ఇలా ప్రయాణించేది ఎలా

ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరా...?

ఇంకా ఎంత కాలానికి ఈ రోడ్డు మోక్షం

ఈ రోడ్డు కు మోక్ష మెప్పుడు సారో...?

ఇదిగో ప్రారంభిస్తున్నాం అదిగో ప్రారంభిస్తున్నాం అంటూ కాలయాపన

రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రారంభం కానీ పనులు

గుంతలు పడిన రోడ్డుతో నడిచేదేలా అంటూ ప్రశాంత్ కాలనీ వాసుల అగ్రహం



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలోని రోడ్డు నెంబర్ 9 లో సీసీ రోడ్డు నిర్మాణం కోసం జిహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేసి ఏడాది పూర్తి కావస్తున్న నేటికీ ఈ రోడ్డుకు మోక్షం లభించక పోవడంతో స్థానికులు అధికారుల తీరు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతలమాయంగా మారిన ఈ రోడ్డులో నిత్యం రాకపోకలు సాధించే విద్యార్థులు వృద్ధులు ఇతరులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక ఈ ఏడాది వర్షాలు కూడా విస్తారంగా కురవడంతో ఈ రోడ్డంతా వరద నీటితో గుంతలు పడి బురదమయంగా మారీ రాకపోకలు సాగించాలని దుస్థితి నెలకొంది. పలుమార్లు స్థానికులు ఈ రోడ్డు దుస్థితిపై స్థానిక ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్, రాజేంద్రనగర్ సర్కిల్ అధికారుల దృష్టికి తెచ్చినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఏడాది కాలంలో జరిగిన బోనాలు, వినాయక చవితి, దసరా ఉత్సవాలు ఇతర శుభకార్యాలు కూడా ఈ దయానియా స్థితిలో ఉన్న రోడ్ లోనే జరుపుకోవాలని దుస్థితి దాపురించిందన్నారు. ప్రధానంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు ఈ మార్గంలో వచ్చి, పోయే ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా కార్లు, ఆటోలు అత్యవసర సమయంలో వచ్చే అంబులెన్సు కూడా రాలేక పోతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. బడాబాబులు, రాజకీయ నాయకులు, ఇతర విఐపి ప్రాంతాల్లో మాత్రం అధికారులు ఆగమేఘాల మీద రోడ్ల నిర్మిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పేదలు సామాన్యులు ఉండే బస్తీలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

రోడ్డు కోసం దరఖాస్తు చేసి ఏడాదైనా... మోక్షం లభించిందా....? శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలోని రోడ్డు నెంబర్ 9లో సి సి రోడ్డు నిర్మించాలని గత ఏడాది (తేదీ 23 సెప్టెంబర్ 2024) నాడు ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేసినా నేటికీ కార్యరూపం దాల్చలేదు. పలుమార్లు ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సిసి రోడ్డు నిర్మించాలని జిహెచ్ఎంసి అధికారులు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న రోడ్డు నిర్మాణం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాధించే ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎట్టకేలకు ఈ రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తై 7 నెలలు కావస్తున్నా... ప్రారంభం కానీ రోడ్డు పనులు ప్రశాంత్ కాలనీ రోడ్ నెంబర్ 9 లో సిసి రోడ్డు నిర్మాణం కోసం ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కాలనీ వాసుల తో కలిసి రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. అధికారులు రోడ్డు నిర్మాణం జరిగే వీధిని పరిశీలించి రూ. 25 లక్షల అంచనాలతో ఉన్నతాధికారులకు సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. చివరికి నిధులు మంజూరు కావడంతో ఎట్టకేలకు రూ. 15.2 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి టెండర్ పిలిచారు. ఈ టెండర్ లో గోగుల రాజు అనే కాంట్రాక్టర్ కు ఈ ఏడాది ఏప్రిల్ 19వ తేదీన ఈ సీసీ రోడ్డు పనులు దక్కాయి. అయితే ఏడు నెలలు గడిచినా జిహెచ్ఎంసి అధికారుల అలసత్వం... కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నేటికీ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. ఈ రోడ్డు నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, కాలనీవాసులు పలుమార్లు అధికారులు, కాంట్రాక్టర్ ఫోన్ ద్వారా విచారిస్తున్న (అడుగుతున్నా ) ఇదిగో ప్రారంభిస్తున్నాం... అదిగో ప్రారంభిస్తున్నామంటూ కాలయాపన చేస్తున్నారని అధికారుల తీరు, సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై అసోసియేషన్ నాయకులు, కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పనులు దక్కించుకున్న మూడు నెలల్లోపు రోడ్డు పనులను పూర్తి చేయాలానే నిబంధనలు ఉన్న కాంట్రాక్టర్ పూర్తిగా నిర్లక్ష్యం వహించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పనిచేయని కాంట్రాక్టర్ కు నోటీసు ఇస్తాం పనిచేయకుంటే రద్దు చేసి మళ్లీ టెండర్ పిలుస్తాం ఏఈ శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో సి సి రోడ్డు నిర్మాణం కోసం టెండర్ తగ్గించుకున్న కాంట్రాక్టర్ ను పనులు ప్రారంభించాలని పలుమార్లు కోరిన ఏవేవో సాకులు చెప్పి కాలయాపన చేస్తున్నాడని ఏఈ వేణు గోపాల్ తెలిపారు. అతనికి నోటీస్ ఇచ్చి ఈ పనిని రద్దు చేసి మళ్లీ టెండర్ పిలిచి వేరే వాళ్లకు అప్పగించి పనిచేయిస్తామన్నారు.

# రూపాయి బెంబేలు



**ఒక్కరోజే 36 పైసలు క్షీణత**
**డాలర్తో పోల్చితే 87.31 వద్దకు**

ముంబై, మార్చి 10: రూపాయికి మరిన్ని చిల్లులుపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం, టారిఫ్ అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటంతోపాటు విదేశీ పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోతుండటంతో దేశీయ కరెన్సీ విలువ సోమవారం ఒకేరోజు 36 పైసలు పడిపోయింది. ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి డాలర్తో పోలిస్తే రూపాయి విలువ వారం కనిష్ఠ స్థాయి 87.31కి జారుకున్నది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు పతనం చెందడంతో కరెన్సీ మార్కెట్లో సెంటిమెంట్ను నిరాశపరిచిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 87.24 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 87.36 కనిష్ఠ స్థాయిని తాకింది. చివరకు 36 పైసలు నష్టపోయి 87.31 వద్ద స్థిరపడింది. గత నెల 25న రూపాయి ఒకేరోజు 47 పైసలు నష్టపోయిన విషయం తెలిసిందే. దీనితర్వాత ఈరోజు అత్యధికంగా పడిపోయింది. డాలర్తో పాటు మిగతా ఆరు కరెన్సీలు కూడా పతనం చెందాయి. గ్లోబల్ మార్కెట్లో బ్యారెల్ బ్రెంటాయిల్ స్వల్పంగా పెరిగి 70.56 డాలర్లు పలుకగా, సెన్సెక్స్ 217.41 పాయింట్లు కోల్పోయింది. దీంతో ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు(ఎఫ్ఐఐ)లు రూ.485.41 కోట్ల పెట్టుబడులను వెనక్కితీసుకున్నారు.

### మళ్లీ నష్టాల్లోకి మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. ఇండస్ట్రియల్స్, చమురు అండ్ గ్యాస్ రంగ షేర్లలో చివరి గంటలో భారీగా అమ్మకాలు చోటు చేసుకోవడం సూచీలు నష్టాల్లోకి జారుకోవడానికి ప్రధాన కారణం. వరుసగా ఎనిమిది సెషన్లుగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ సోమవారం 217.41 పాయింట్లు పతనం చెంది 74,115.17 వద్ద స్థిరపడింది. ప్రారంభంలో 74,741 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకిన సూచీ ఇంట్రాడేలో 74,022.24 పాయింట్లకు పడిపోయింది. మరో సూచీ నిఫ్టీ సైతం 92.20 పాయింట్లు కోల్పోయి 22,460.30 వద్ద స్థిరపడింది. దీంతో మదుపరులు రూ.4 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.4,43,269.25 కోట్లు కరిగిపోయి రూ.3,93,85,818.73 కోట్లు(4.51 ట్రిలియన్ డాలర్లు)గా నమోదైంది.

# గోల్డ్ రష్కు కారణాలివే..

ట్రంప్ సుంకాలతోనూ బంగారం ధరలు పైపైకి

ఈ ఏడాదీ మదుపరులకు హాట్ ఫేవరేట్ బంగారమే. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు.. తమకు వాటిల్లే నష్టాల నుంచి రక్షణగా పుత్తడినే ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే గడిచిన 12 నెలల్లో పసిడి ధర 40 శాతానికిపైగా ఎగబాకింది. అయితే ఇదొక్కటే గోల్డ్ రేట్లను పరుగులు పెట్టిస్తున్న కారణమా? అంటే కాదనే చెప్పాల్సి వస్తున్నది. ఈ గోల్డ్ రన్ వెనుక ఒక్క కారణమే ఉందంటే ఎంతమాత్రం సరికాదు మరి. అయితే ఇంకేంటి? బంగారం ధరలు రికార్డుల్లో పరుగులు పెట్టడానికి ప్రధాన కారణాలను విశ్లేషిస్తే..



### అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్

జూన్ 2022లో అమెరికా ద్రవ్యోల్బణం 9.1 శాతం గరిష్ఠాన్ని తాకింది. నిజానికి ఆ ఏడాది మార్చి నుంచే ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్.. ధరల అదుపునకు వడ్డీరేట్లను పెంచ డం మొదలుపెట్టింది. అయినప్పటికీ ఫలితం శూన్యం. దీంతో జూలై 2023దాకా రేట్లను ఫెడ్ రిజర్వ్ పెంచుతూనే పోయింది. ఆ తర్వాత కూడా సెప్టెంబర్ 2024 వరకు వడ్డీరేట్లను తగ్గించకుండా గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచింది. భారత్లోనూ ఆర్బీఐ ఇదే రకమైన ద్రవ్య విధానాన్ని అవలంభించిన విషయం తెలిసిందే. అయితే ఇన్వెస్టర్లు డాలర్ కంటే గోల్డ్ సురక్షితమని భావించి పెద్ద ఎత్తున కొనడం మొదలు పెట్టారు. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో ఫిబ్రవరి 2024 నుంచి పసిడి ధరలు పెరగడం మొదలైంది. కానీ గతకొద్ది నెలలుగా ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గిస్తూ వస్తున్నది. ఇప్పటికే 100 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. అయితే ద్రవ్యోల్బణం ఇంకా ఎక్కువగానే ఉండటంతో చివరి ద్రవ్యసమీక్షలో వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచింది. ఈ పరిణామం గ్లోబల్ మార్కెట్లో ధరలను అధిక స్థాయిల వద్దే ఉంచేలా చేస్తున్నది.

### సెంట్రల్ బ్యాంకులు

ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని భారీగా కొని నిల్వ చేసుకుంటున్నాయి. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇవి చక్కగా ఉపయోగపడుతాయని రిజర్వ్ బ్యాంకులు గట్టిగా విశ్వసిస్తున్నాయి. ఈ క్రమంలోనే భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు పెరిగినప్పుడు డిమాండ్ మరింత పెరుగుతున్నది. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పుడు, ఆ తర్వాత చైనా-తైవాన్ మధ్య సంఘర్షణలు తలెత్తినప్పుడు, ఇజ్రాయెల్-హమాస్ దాడులు జరిగినప్పుడు పసిడి కొనుగోళ్లను సెంట్రల్ బ్యాంకులు పెంచుతూపోయాయి. భారత్, చైనా ఈ విషయంలో ముందుంటున్నాయి.

### స్వదేశంలోకి తరలింపులు

సెంట్రల్ బ్యాంకులు కేవలం బంగారాన్ని కొనడమే కాదు.. ఇన్నాళ్లూ విదేశాల్లో దాచిపెట్టిన పసిడి నిల్వలను తమ దేశంలోకి తీసుకొచ్చుకుంటున్నాయి. భారత్, అమెరికాసహా పలు దేశాల రిజర్వ్ బ్యాంకులు, ఇన్వెస్టర్లు, ట్రేడర్లు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వాల్ట్లల్లో బంగారాన్ని దాచిపెడుతున్నాయి. అయితే గత ఏడాది నుంచి ఈ పుత్తడి నిల్వలను తమతమ దేశాల్లోకి అంతా తీసుకెళ్తున్నారు. తమ సొంత వాల్ట్లల్లో భద్రపర్చుకుంటున్నాయి. దీనికి అసలు కారణం తెలియకపోయినా.. ట్రంప్ టారిఫ్లు లేదా ఇతర సుంకాల నేపథ్యంలో ముప్పు పొంచి ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. రష్యన్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ హోల్డింగ్స్లల్లో దాదాపు 300 బిలియన్ డాలర్లను అమెరికా, దాని మిత్ర దేశాలు బ్లాక్ చేశాయి. దీంతో మన సొమ్ము మన దగ్గరే ఉంటే ఉత్తమమన్న ఆలోచనకు అన్ని దేశాలూ వస్తున్నాయి. ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత న్యూయార్క్ కొమెక్స్ ఎక్స్ఛేంజ్కు గోల్డ్ షిప్మెంట్స్ దాదాపు 75 శాతం పెరగడం గమనార్హం. బ్రిటన్ వాల్ట్లల్లో నుంచి బంగారాన్ని వెనక్కి తీసుకుంటుండటంతో భౌతిక బంగారానికి అక్కడ డిమాండ్ ఒక్కసారిగా పెరుగుతున్నది. గ్లోబల్ మార్కెట్లో ధరల పెరుగుదలకూ ఇది కూడా కారణమే.

### మార్కెట్ డిమాండ్

బహిరంగ మార్కెట్ల నుంచి పుత్తడికి డిమాండ్ పెరుగుతుండటం కూడా ధరలను ఎగదోస్తున్నది. జ్యుయెల్లర్స్, ఇండస్ట్రీ, ఇన్వెస్టర్లు, సెంట్రల్ బ్యాంకులు, రిటైల్ కస్టమర్ల నుంచి బంగారానికి ఆదరణ పెరుగుతూపోతున్నది. గత ఏడాది రికార్డు స్థాయిలో 4,974 టన్నుల గోల్డ్ డిమాండ్ నమోదైంది. దీని విలువ మునుపెన్నడూ లేనివిధంగా 382 బిలియన్ డాలర్లను తాకింది.

### వాణిజ్య యుద్ధం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ప్రతీకార సుంకాలకు దిగుతుండటంతో ట్రేడ్వార్ భయాలు చుట్టుముడుతున్నాయి. మెక్సి కో, కెనడాలతోపాటు చైనా, భారత్ మరికొన్ని దేశాలపై పెద్ద ఎత్తున సుంకాలను పెంచుతామని హెచ్చరిస్తున్నది చూస్తూనే ఉన్నాం. ఇప్పటికే కొన్ని దేశాలపై అమలు చేస్తుండగా, మరికొన్నింటిపై వచ్చే నెల నుంచి మొదలు కానున్నాయి. ఇది స్టాక్ మార్కెట్లను కూలదోస్తున్నది. ఫలితంగా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపునకు మళ్లిస్తున్నారు. ఇదొక్కసారిగా డిమాండ్ను పెంచుతున్నది. గత ఏడాది భారతీయ మార్కెట్లో తొలిసారి తులం 24 క్యారెట్ బంగారం గరిష్ఠంగా రూ.89,450 పలికిన సంగతి విదితమే. గ్లోబల్ మార్కెట్లోనూ ఔన్స్ 2,950 డాలర్ల దరిదాపుల్లోకి వెళ్లింది.

**ఏటా సగటున 3వేల టన్నుల బంగారాన్ని తవ్వి తీస్తున్నారు.**

**2022 నుంచి 2024 మధ్య 3,299 టన్నుల పుత్తడిని సెంట్రల్ బ్యాంకులు కొన్నాయి.**

**గత ఏడాది పోలాండ్ (89.54 టన్నులు) తర్వాత అత్యధికంగా పసిడి నిల్వల్ని పెంచుకున్నది భారత్ (72.60 టన్నులు).**

**నిరుడు సెప్టెంబర్ ఆఖరునాటికి ఆర్బీఐ వద్ద 854 టన్నుల బంగారం నిల్వలు.**

**2024 మే, అక్టోబర్ నెలల్లో బ్రిటన్లో దాచిన 200 టన్నుల బంగారాన్ని తిరిగి తెచ్చుకున్న ఆర్బీఐ.**

## చలి పంజాకు గురికాకుండా



సాధారణంగానే శీతకాలంలో రోగ నిరోధక శక్తి తగ్గితుంది. మరీ ముఖ్యంగా గర్భిణులపై చలి తీవ్ర ప్రభావం చూపుతుంది. జలుబు, దగ్గుతోపాటు కీళ్లు పట్టేయడం, పొడిచర్మం వంటి సమస్యలు వారిని ఇబ్బంది పెడతాయి. కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే.. చలికాలంలో గర్భిణులు ఇబ్బంది పడకుండా ఉంటారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చలి వాతావరణం, పదేపదే మూత్రానికి వెళ్లాల్సిరావడం వల్ల.. ఈ కాలంలో గర్భిణులు నీళ్లు తక్కువగా తాగుతుంటారు. దాంతో డీహైడ్రేషన్ బారిన పడతారు. అయితే, గర్భిణుల్లో డీహైడ్రేషన్ చాలా ప్రమాదకరంగా పరిణమిస్తుంది. శరీరంలో తగినంతగా నీటి స్థాయిలు లేకపోతే.. ఉమ్మనీరు తగ్గిపోయే ప్రమాదం ఉంటుంది. ఇది బిడ్డ ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పరిస్థితి అలాగే కొనసాగితే.. ముందస్తు డెలివరీ అయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి.. ఏ కాలమైనా తగిన మోతాదులో నీళ్లు తాగడం మంచిది. ఈ కాలంలో చర్మం పొడిబారడం సహజం. ఇక గర్భిణుల్లో పొట్ట పెరిగేకొద్దీ చర్మం సాగుతూ ఉంటుంది. దాంతో చర్మం పగిలి.. ఆ ప్రదేశంలో దురద పెడుతుంది. చలికాలంలో ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. అందుకే.. వైద్యుల సూచన మేరకు ప్రత్యేక క్రీములు, లోషన్లు, నూనెలు రాసుకోవాలి. రోజుకు ఒకటి రెండుసార్లు పొట్ట భాగంలో నెమ్మదిగా మసాజ్ చేసుకోవాలి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగవడంతోపాటు చర్మం తేమగా ఉంటుంది. ప్రసవం తర్వాత స్ట్రెచ్‌మార్క్స్ రాకుండా కూడా తోడ్పడుతుంది. చలికాలంలో వేధించే మరో ప్రధాన సమస్య.. కీళ్లనొప్పులు. చలి గాలులకు శరీరంలోని రక్తనాళాలు కుంచించుకుపోయి.. రక్త ప్రసరణ నెమ్మదిస్తుంది. దాంతో కండరాలు, కీళ్లు బిగుసుకుపోతాయి. గర్భిణులను ఈ సమస్య మరింత ఎక్కువగా వేధిస్తుంటుంది. దీనినుంచి బయటపడేందుకు.. వైద్యుల సలహా మేరకు నిపుణుల ఆధ్వర్యంలో 'అరోమా థెరపీ' చేయించుకోవడం మంచిది. లావెండర్, టీ ట్రీ, యూకలిప్టస్ వంటి నూనెలతో శరీరాన్ని సున్నితంగా మసాజ్ చేయించుకోవాలి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది. శారీరక నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

## ఫ్యాషన్ రంగవల్లిక బంజారా అల్లిక







దుస్తులంటే నాగరికత. ఆ దుస్తులే అస్తిత్వ పతాకలు. రంగులే అభిరుచుల వ్యక్తీకరణ. ఆహార్యమే గుర్తింపు, గౌరవం, వారసత్వం. అవన్నీ కోల్పోతే పరాయీకరణే. రంగురంగుల హంగులు ఉండే వస్త్రశ్రేణితో అలరించిన నిన్నటి తరం బంజారాలు.. కాల ప్రవాహంలో తమ ఆహార్యాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో గతించిన వైభవాన్ని తిరిగి తీసుకురావడమే కాదు.. ఆ బంజారాల వస్త్ర సౌందర్యాన్ని ఆధునిక దుస్తులకు అపాదిస్తున్నది బంజారా కసూతి సంస్థ. లంబాడీ మహిళలను ఆత్మన్యూనత నుంచి ఆత్మగౌరవం వైపు నడిపిస్తున్నది. తెలంగాణలో లంబాడీలు ఉన్నట్టే.. కర్ణాటకలోనూ ఉన్నారు. వీరిని లంబానీలు అని పిలుస్తారు. ప్రాంతం వేరైనా వీరి కట్టూ, బొట్టూ ఒకేలా ఉంటుంది. విజయపుర ప్రాంతంలో లంబాడీ సామాజిక వర్గానికి చెందినవాళ్లు అధిక సంఖ్యలో ఉంటారు. ఇక్కడి మహిళలు చూపు తిప్పుకోలేనంత అందమైన దుస్తులు, ఆభరణాలను నిండుగా ధరించేవారు. ఒకప్పుడు వీరి ఆహార్యం చూడగానే బంజారాలని గుర్తుపట్టేవాళ్లు. కానీ, ఇప్పుడు తలపై నుంచి జారుతూ ఉండే అద్దాల అంచుల టుక్రీ మెరుపులు లేవు. సంప్రదాయ గాగ్రీ (లెహంగా) కూడా ధరించట్లేదు. కాంక్లీ (రవిక లాంటిది), దాని పైనుంచి వేసుకునే ఆభరణాలు కూడా దాదాపు కనుమరుగయ్యాయి. గాగ్రీ బదులు చీర కట్టుకుంటున్నారు. ఒకప్పుడు వస్త్రధారణ వల్ల ప్రత్యేకంగా కనిపించే ఈ బంజారా బిడ్డలు సాధారణ ప్రజల్లో కలిసిపోయారు. అందరిలా ఉండాలన్న కోరిక వాళ్లకు లేదు. సంప్రదాయ వస్త్రధారణ పట్ల ప్రేమ తప్ప వ్యతిరేకత లేదు. వారసత్వ కళ మీద మమకారమే కానీ ఛీత్కారం లేదు. వారికి లేనిదల్లా ఉపాధే! డబ్బే అన్నిటినీ శాసిస్తున్న ఈ కాలంలో వారి జీవన సౌందర్యం కనుమరుగైపోయింది.

### కనువిందు చేసే అందాలు

చేతిలో డబ్బుల్లేని కాలం దాపురించడంతో బతుకు దెరువు కోసం కూలీనాలీ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. గూడేల్లో దర్జాగా ఉన్న బంజారా బతుకులు పట్నాల్లో పరుగులు తీయడం మొదలుపెట్టాయి. ఈ క్రమంలో వాళ్లకే సొంతమైన అల్లికలు చిక్కుల్లో పడ్డాయి. అలా మెరిసే అద్దాలు దారాల కుట్లకు దూరమయ్యాయి. రంగురంగుల అతుకులు ఆదరించేవాళ్లు లేక గతుక్కుమన్నాయి. అల్లి'కళ'కు దూరమై సంప్రదాయ వస్త్రశ్రేణిని కాదని సింథటిక్ చీరలు చుట్టుకుంటున్నారు బంజారా మహిళలు. ఆరోగ్యవంతమైన వస్త్రధారణ వదిలి రోగాల్ని అంటించే వస్త్రాలను ఆదరిస్తున్నారు. ఈ దయనీయమైన స్థితిని ఆశా పాటిల్ గుర్తించింది. విజయపురలో పుట్టిన ఆమె చిన్నప్పటి నుంచి లంబానీల దుస్తులు, వాటి ప్రత్యేకతలను ముచ్చటపడి చూస్తూ ఉండేది. కాలక్రమంలో వచ్చిన మార్పుల వల్ల లంబాడీల దుస్తులు మాయమవడం ఆమెను కలచి వేసింది. ఆ సామాజిక వర్గంలో ఎంబ్రాయిడరీ మెలకువలు తెలిసిన మహిళల్ని చేరదీసి ఆ కళను బతికించే పనికి పూనుకున్నది. బంజారా కసూతి అనే సంస్థను ప్రారంభించింది. సృజనాత్మకమైన అల్లికల్లో చేతి వృత్తుల వారి నైపుణ్యాలను, సంప్రదాయ దుస్తులను కాపాడుకోవడం ఈ సంస్థ లక్ష్యం.

### పల్లెల్లో ఫ్యాషన్ పాఠాలు

హస్తకళలు, సంస్కృతిని కాపాడుకోవడం కోసం పాటుపడితే కడుపునిండట్లేదనే హస్తకళాకారులు ఇతర వృత్తులకు మారిపోతున్నారు. ఈ రెండు పరిణామాలతో ఎన్నో హస్తకళలు అంతరించి పోతున్నాయి. అవసాన దశలో ఉన్న లంబాడీ ఎంబ్రాయిడరీ, చేనేత హస్తకళలను కాపాడుకోవాలంటే ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత కల్పించడం కూడా బంజారా కసూతి లక్ష్యంగా పెట్టుకుంది. విజయపుర సమీప గ్రామాలను ఒక యూనిట్‌గా ఆశా పాటిల్ ఎంపిక చేసుకుంది. ఆ గ్రామాల్లో అల్లిక నైపుణ్యం ఉన్న 18 మంది బంజారా మహిళలను గుర్తించింది. వారంతా కలిసి పనిచేసేందుకు, కొత్త పనులు నేర్చుకునేందుకు సిద్ధపడ్డారు. మార్కెట్‌కి అనుగుణంగా ఆధునిక దుస్తులపై లంబాడీల అల్లికల డిజైన్లు వేసేందుకు వాళ్లకు శిక్షణ ఇచ్చారు. ఎంబ్రాయిడరీలో వాళ్లకు ఉన్న నైపుణ్యంతోపాటు అందులో రాటుదేలేలా, పనిచేసేలా ప్రోత్సాహాన్ని అందించింది ఆశా. వర్క్‌షాప్‌లు నిర్వహించి ఆధునిక దుస్తులు, మార్కెట్ గురించి అవగాహన కల్పించింది. బంజారా కసూతి ప్రయాణం మొదలైన తర్వాత ఆశా పాటిల్‌తో కలిసి పనిచేసేందుకు సీమా కిశోర్ చేయి కలిపింది. ఇద్దరూ కలిసి లంబాడీ కళను, సంప్రదాయాలను కాపాడుతూ రేపటి కోసం కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టారు.

### అద్దాల మెరుపులెన్నో

బంజారా కసూతి లక్ష్యం నెరవేర్చేందుకు ఖాదీ, కాటన్, లినెన్, మిక్స్ ఫ్యాబ్రిక్‌లతో రూపొందించిన దుస్తులపై అల్లికల డిజైన్లను వేయించడం మొదలుపెట్టారు. సంప్రదాయ దుస్తులైన కుర్తా పైజామాల నెక్, హ్యాండ్ బార్డర్‌లపై అద్దాల మెరుపులు, రంగుల అల్లికలతో ఫ్యాషన్ మార్కెట్‌కి కొత్తందాలు పరిచయం చేశారు. చీరలు, రవికెలకు ఈ అల్లికలు మరింత సొబగుగా కుదిరాయి. ఇక పాశ్చాత్య దుస్తులపై వేసిన బంజారా కసూతి డిజైన్లకు విశేషంగా ఆదరణ లభించింది. యువత డిమాండ్‌కు అనుగుణంగా బంజారా అతివలు అద్భుతాలు చేశారు. ఈ విజయం తర్వాత వస్త్రంతో తయారుచేసిన హ్యాండ్ బ్యాగులు, కుషన్లపై కూడా బంజారా అద్దాల మెరుపులు అద్ది ఇల్లు చక్కదిద్దుకుంటున్నారు.

### ప్రౌడ్ బంజారా

చేనేత వస్త్రాలను, ఎంబ్రాయిడరీని ఈతరానికి నచ్చేలా తీర్చిదిద్దడంలో బంజారా కసూతి కృషి ఫలించింది. అనుకున్నట్టే వాళ్లకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరడంతో వేరే వ్యవసాయ పనులకు వెళ్లకుండా పూర్తిగా అల్లికలు, కుట్ల పనుల్లోనే ఉండిపోయారు ఆ మహిళలు. ఒక ప్రాంతంలో విజయవంతమైన ఈ ప్రయోగాన్ని మిగతా ప్రాంతాలకు విస్తరిస్తూ పోయారు ఆశా, సీమా. ఇప్పుడు మొత్తం అయిదు ప్రాంతాల్లో బంజారా కసూతి పని చేస్తున్నది. అరవై మంది మహిళలు ఎంబ్రాయిడరీనే జీవనాధారంగా ఎంచుకుని బతుకుతున్నారు. పూర్వికుల నుంచి వారసత్వంగా వచ్చిన ఈ అల్లికను రేపటి తరం మరచిపోకుండా కాపాడుకునేందుకు వారికి బంజారా కసూతి ఓ అవకాశం కల్పించింది. అంతేకాదు లంబాడీల వేషభాషలపై సమాజంలో ఉండే చిన్నచూపు వల్ల వాళ్ల పిల్లల్లో న్యూనతాభావం పెరిగింది. సంప్రదాయ దుస్తులు ధరించడానికి ఆసక్తి చూపట్లేదు. బంజారా కసూతి ప్రయోగంతో బంజారా వస్త్ర శ్రేణికి నగరాల్లో ఆదరణ పెరిగింది. దీంతో తమ వారసత్వ దుస్తు లు ధరించడం కోసం ఆసక్తి చూపడమే కాదు గర్వంగా భావిస్తున్నారు బంజారా అతివలు.

# సీఎం ఎంపికలో చారిత్రక తప్పిదం



పురాతన పార్టీగా పేరున్న కాంగ్రెస్ దేశంలోని మూడు రాష్ట్రాల్లో మాత్రమే సొంతంగా అధికారంలో ఉన్నది. వాటిలో దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక ఒకటైతే, అతికష్టం మీద అధికారంలోకి వచ్చిన తెలంగాణ రెండవది. పద్నాలుగేండ్ల పాటు ఉద్యమాన్ని నడిపించి, మరో పదేండ్లు ప్రభుత్వంలో ఉన్న బీఆర్ఎస్‌ను కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. కానీ, ఆ పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రి ఎంపికలో చారిత్రక తప్పిదం చేసినట్టు కనిపిస్తున్నది. రాష్ట్రంలోని మిగతా సీనియర్ నాయకులను కాదని ఓటుకు నోటు కేసులో చిక్కుకున్న రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టడం ఆ పార్టీ చేసిన అతి పెద్ద తప్పిదంగా మారింది. కనీసం మంత్రిగా కూడా అనుభవం లేని రేవంత్‌రెడ్డి ఏడాది పాలనలో ముఖ్యమంత్రిగా ఎలాంటి మార్పులు తీసుకురాకపోగా రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల అరెస్టులు, సోషల్ మీడియా వ్యాఖ్యలపై పోలీసు కేసులు ఆ పార్టీ ప్రతిష్ఠను దిగజార్చుతున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంపై కక్షగట్టి కేసీఆర్, కేటీఆర్ లాంటి నాయకులపై ఉన్న కోపాన్ని తీర్చుకోవడానికి ప్రభుత్వాన్ని వాడుకుంటున్నారు. 'ఫార్ములా-ఈ' కార్ రేసు కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేయాలనే ఆతృతతో ఉన్న రేవంత్‌రెడ్డి ఎంతకైనా దిగజారేందుకు ప్రయత్నిస్తున్నారు. కేటీఆర్ లాంటి నాయకుడిని అరెస్టు చేసి ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను భయపెట్టాలని చూస్తున్న ఆయన ప్రయత్నాలు ఏ మాత్రం సఫలం కావడం లేదు. ఇవన్నీ కాంగ్రెస్ పరువును దిగజార్చుతున్నాయి. ఒక జాతీయ పార్టీ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలా దిగజారడం ఇదే మొదటిసారి కావచ్చు. ఇలాగే తన వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ వైషమ్యాల కోసం ఇలాగే సమయం వృథా చేస్తే ఆ నష్టం కేవలం కాంగ్రెస్ పార్టీకే కాదు ఈ రాష్ట్ర ప్రజలకు కూడా జరుగుతుంది. ఇక తెలంగాణ ఉద్యమ చిహ్నాలను, రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాలను మార్చే ఉద్దేశంతో ఉన్న ఆయన మొదట రాజముద్రను మార్చాలని ప్రయత్నించి భంగపడ్డారు. తర్వాత టీఎస్ స్థానంలో టీజీని తీసుకొచ్చారు. ఇలా పేర్లు, చిహ్నాల మార్పులపై తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఆయన జాతీయస్థాయిలో బీజేపీపై కాంగ్రెస్ చేస్తున్న పోరాటాలకు, విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన వైఖరితో జాతీయస్థాయిలో కాంగ్రెస్ పరువు పల్చనయ్యే అవకాశం ఉన్నది. ఇక, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు విషయంలోనూ రేవంత్‌రెడ్డి విఫలమయ్యారు. ఇప్పటివరకు రుణమాఫీ పూర్తికాలేదు. దానికోసం ఆశగా ఎదురు చూసిన రైతులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించి, ఇప్పుడు రూ.12వేలు మాత్రమే ఇస్తామని స్పష్టం చేశారు. ఇలా హామీలు ఇచ్చి అమలు చేయలేకపోతే రేవంత్‌రెడ్డి మాత్రమే వ్యక్తిగతంగా బాధ్యుడు కాదు, ఆ పార్టీ జాతీయ నాయకత్వం కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. లేదంటే తెలంగాణలోనే కాదు, మరే రాష్ట్రంలోనూ ప్రజలు ఆ పార్టీని నమ్మరు. అంతెందుకు మహారాష్ట్రలో కాంగ్రెస్ హామీలను ఎవరూ పట్టించుకోలేదు. తెలంగాణలో అమలు చేయని హామీలు తమకెందుకని అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారు. హామీల అమలుపై కంటే కక్ష రాజకీయాలపై దృష్టిపెడితే ఫలితాలు ఇలాగే ఉంటాయని గ్రహించిన ఆ పార్టీ మహారాష్ట్రలో కర్ణాటక, తెలంగాణ హామీల మాట ఎత్తొద్దని నాయకులకు నిర్దేశించింది. చివరికి కాంగ్రెస్ పార్టీ జరిపిన విజయోత్సవాలకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రావడానికి సుముఖత చూపలేదంటే రేవంత్ సారథ్యంలోని ఆ పార్టీ ఏ మేరకు విజయం సాధించిందో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది కాలంలో అసలు తెలంగాణలో కనిపించదగిన మార్పేమీ రేవంత్‌రెడ్డి తీసుకురాలేకపోయారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్న ఆయన ఏడాది గడుస్తున్నా ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఏదైనా జాతీయ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మిగతా రాష్ట్రాల్లోనూ చెప్పుకొని ప్రచారం చేసుకుంటుంది. కానీ, తెలంగాణ విషయంలో మాత్రం ఆ పార్టీ జాతీయ నాయకత్వం చెప్పుకోవడానికి సంకోచిస్తున్నది. మామూలుగా కాంగ్రెస్‌కు ముఖ్యమంత్రులను మార్చే అలవాటు ఉన్నది. కానీ, ఎదురుచూసి నిర్ణయం తీసుకుందామన్న ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి రేవంత్ దూకుడు మనస్తత్వం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయి. అధిష్ఠానం సూచనలను తెలంగాణ పాలకులు ఏ మాత్రం పట్టించుకోవట్లేదన్న విమర్శలున్నాయి. మిగతా నాయకులతో అంటీముట్టనట్టు వ్యవహరించడం వల్ల ఆయనపై అధిష్ఠానం గతంలో సీరియస్ అయిన విషయం అందరికీ తెలిసిందే. రూ.15 వేల రైతు భరోసాపై వెనక్కి తగ్గడంపై క్యాబినెట్ సహచరుల సూచనలను ఆయన పట్టించుకున్నట్టు కనిపించలేదు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పుకొంటున్న రేవంత్‌రెడ్డికి ప్రతిపక్షాలు చేస్తున్న పోరాటాలకు ప్రజల మద్దతు విశేష స్థాయిలో ఎందుకు ఉంటుందన్న విషయాన్ని గ్రహించడం లేదు. లగచర్ల సహా ప్రతిపక్షాలు చేసే ఏ పోరాటాలకైనా ప్రజలు భారీగా మద్దతునిస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆమె అమలుచేసిన సం క్షేమ పథకాలా? లేదంటే ఆమె విధించిన ఎమర్జెన్సీ నా? అన్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ ఆలోచించుకోవాలి. తెలంగాణలో ఎలాగూ విశ్వాసం కోల్పోయింది. ఇప్పటికైనా తెలంగాణలోని నాయకత్వానికి కాంగ్రెస్ అధిష్ఠానం సరైన మార్గ నిర్దేశం చేయకపోతే మిగతా రాష్ట్రాల్లోనూ ఆ పార్టీకి అదే గతి పడు తుంది. ఇందులో అనుమానం లేదు.

# మీ కాళ్లు బలహీనంగా ఉన్నాయా వీటిని తినండి.. దృఢంగా మారుతాయి



శరీరంలోని అన్ని అవయవాలు బలంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్రతి ఒక్క అవయవం ఆరోగ్యంగా, దృఢంగా ఉంటేనే శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ క్రమంలోనే కొందరు శరీరం ఎంత దృఢంగా ఉన్నప్పటికీ కాళ్లు బలహీనంగా ఉంటాయి. అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా ఉంటుంది. అలాగే కండరాల నిర్మాణం కూడా సరిగ్గా ఉండదు. దీంతో పాదాల నొప్పులు వస్తుంటాయి. అయితే సరైన ఆహారం తీసుకుంటే శరీరంలోని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. కాళ్లు ఆరోగ్యంగా ఉండి కండరాల నిర్మాణం జరగాలంటే ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. పలు ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కాళ్లను దృఢంగా ఉంచుకోవచ్చు. కాళ్లలో ఉండే కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. ఇక అందుకు ఏమేం ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### చికెన్..

చికెన్‌ను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. అయితే చికెన్‌లో లెగ్ పీస్‌లను తింటుంటారు. ప్రోటీన్లు కావాలంటే చికెన్ బ్రెస్ట్ పీస్‌లను తినాలి. లెగ్ పీస్‌లకు కొవ్వు బాగా ఉంటుంది. కనుక లెగ్ పీస్‌లను తినకూడదు. బ్రెస్ట్ పీస్‌లలో ప్రోటీన్లు ఉంటాయి. కనుక బ్రెస్ట్ పీస్‌లను తింటే కండరాలకు బలం కలుగుతుంది. ముఖ్యంగా కాళ్లలో ఉండే కండరాలు నిర్మాణం అవుతాయి. కండరాలు దృఢంగా మారుతాయి. అదేవిధంగా పెరుగును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. దీంతోపాటు కండరాలకు బలం కలుగుతుంది. పెరుగును తింటున్నా కూడా కాళు బలంగా మారుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి. పెరుగులో ఉండే ప్రొబయోటిక్ ఆహారాలు, ప్రోటీన్లు కండరాలకు మేలు చేస్తాయి. కనుక పెరుగును రోజూ తినాలి.

### పనీర్..

పనీర్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. పనీర్ ద్వారా మనకు ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. దీంతో కండరాల నిర్మాణం జరుగుతుంది. కాళ్లు బలహీనంగా ఉన్నవారు పనీర్ ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కాళ్లలోని కండరాలు దృఢంగా మారుతాయి. కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే పాలకూరను తినడం వల్ల కూడా కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల శరీరానికి కావల్సిన క్యాల్షియం లభించడంతోపాటు ప్రోటీన్లు కూడా అందుతాయి. దీంతో కాళ్లు దృఢంగా మారుతాయి. అలాగే కాళ్లు బలంగా మారాలంటే చిలగడదుంపలను కూడా తినవచ్చు. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి కావల్సిన ప్రోటీన్లను, శక్తిని అందిస్తాయి.

### చియా విత్తనాలు..

ఇక సముద్రపు చేపలను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు ఈ చేపలను తింటే మంచిది. దీంతో మన శరీరానికి కావల్సిన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. ఇవి కండరాల నిర్మాణానికి ఎంతగానో దోహదం చేస్తాయి. దీంతో కాళ్లు దృఢంగా, ఆరోగ్యంగా మారుతాయి. అలాగే క్వినోవాను కూడా తినవచ్చు. ఇవి శరీరానికి ఎంతో శక్తిని అందిస్తాయి. కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. ప్రోటీన్లను అందిస్తాయి. దీని వల్ల కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అదేవిధంగా చియా విత్తనాలను కూడా తినవచ్చు. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి కావల్సిన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. ఇవి కాళ్లను బలంగా మారుస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల కాళ్లు బలంగా మారుతాయి. శరీరానికి కూడా శక్తి లభిస్తుంది.

# రాత్రి భోజనం అనంతరం కడుపు ఉబ్బరంగా ఉంటుందా అయితే అందుకు కారణాలు ఇవే



ప్రస్తుత తరుణంలో జీర్ణ సమస్యలు అనేవి చాలా మందికి కామన్ అయిపోయాయి. అప్పుడే పుట్టిన శిశువులు కూడా జీర్ణ సమస్యల బారిన పడుతున్నారు. గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం, మలబద్దకం, గుండెల్లో మంటగా అనిపించడం.. ఇలాంటివన్నీ జీర్ణ సమస్యలుగా చెప్పవచ్చు. అయితే వీటిల్లో ఒకటి వచ్చిందంటే మిగిలినవి కూడా ఆటోమేటిగ్గా వచ్చేస్తాయి. కనుక ఏ జీర్ణ సమస్య వచ్చినా దాన్ని తగ్గించుకోవాలి. లేదంటే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. ఇక చాలా మందికి రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కడుపు ఉబ్బరంగా ఉంటుంది. దీంతోపాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తుంటాయి. అయితే ఇందుకు పలు ప్రధాన కారణాలు ఉంటాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొవ్వు పదార్థాలను తినడం..

రాత్రి పూట చాలా మంది కొవ్వు పదార్థాలను తింటుంటారు. అయితే వీటిని రాత్రి పూట తినకూడదు. రాత్రి భోజనంలో కొవ్వు పదార్థాలను తింటే అవి సరిగ్గా జీర్ణం కావు. పేగుల్లో కదలికలు సరిగ్గా ఉండవు. జీర్ణాశయంలోనే కొవ్వు పదార్థాలు ఎక్కువ సమయం పాటు ఉంటాయి. ఇలా దీర్ఘకాలంలో రాత్రి పూట కొవ్వు పదార్థాలను తినడం వల్ల కడుపు ఉబ్బరం వస్తుంది. దీన్ని అజీర్తి కారణంగా వచ్చిన కడుపు ఉబ్బరం అని చెప్పవచ్చు. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే ఈరకంగా కడుపు ఉబ్బరం వస్తుంది. ఇక కొందరికి పాలు లేదా పాల ఉత్పత్తులు పడవు. పాలలో ఉండే లాక్టోజ్ అనే పదార్థం కారణంగా ఆయా ఉత్పత్తులను తీసుకున్నప్పుడు సరిగ్గా జీర్ణం కావు. ఇవి గ్యాస్ ట్రబుల్ ను కలగజేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. మీరు పాలు లేదా పాల ఉత్పత్తులను తీసుకున్నప్పుడు కడుపు ఉబ్బరం వస్తుంటే వాటి వల్లే ఆ సమస్య వస్తుందని గమనించాలి.

### ఫైబర్‌ను తీసుకోవడం..

కొందరికి ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకుంటే పడదు. అజీర్తి, గ్యాస్ ఏర్పడుతాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తీసుకుంటే కడుపు ఉబ్బరం ఏర్పడితే ఆయా ఆహారాలను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేయాలి. దీంతో సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే శీతల పానీయాలు, సోడాలను తాగడం వల్ల కూడా కొందరికి పడవు. ఫలితంగా గ్యాస్ ట్రబుల్ సమస్య ఏర్పడుతుంది. ఇది పొట్ట ఉబ్బరాన్ని కలగజేస్తుంది. అదేవిధంగా సోడియం అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా సరిగ్గా జీర్ణం అవకపోతే గ్యాస్ ఏర్పడి పొట్టలో ఉబ్బరం వస్తుంది. దీంతోపాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తాయి.

### అతిగా భోజనం చేయడం..

కొందరు అతిగా భోజనం చేస్తుంటారు. రాత్రిపూట సహజంగానే వారు ఎక్కువ ఆహారం తింటుంటారు. అయితే ఇలా చేయడం మంచిది కాదు. ఇది గ్యాస్, అజీర్తిని కలగజేస్తుంది. దీంతో కడుపు ఉబ్బరం కూడా వస్తుంది. రాత్రి పూట తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినాలి. అలాగే వీలైనంత త్వరగా భోజనం చేయాలి. ఇలా పలు సూచనలు పాటిస్తూ ఆయా ఆహారాలను తీసుకోవడం మానేస్తే కడుపు ఉబ్బరం సమస్య నుంచి బయట పడవచ్చు. భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను తింటుంటే కడుపు ఉబ్బరం నుంచి బయట పడవచ్చు. దీంతో గ్యాస్ సమస్య కూడా తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

# నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 74వేల పాయింట్లకు పడిపోయింది. ప్రధాన బెంచ్‌మార్క్ సూచీలన్నీ ప్రారంభంలోనే లాభాలను కోల్పోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 74,392.54 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,401.11 గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 73,770.59 పాయింట్లకు చేరింది. చివరకు 200.85 పాయింట్ల నష్టంతో 73,828.91 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.30 తగ్గి.. 22,397.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. దాదాపు 1,463 షేర్లు పెరగ్గా.. 2,348 షేర్లు పతనమైంది. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, హీరో మోటోకార్ప్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హిందాల్కో ఇండస్ట్రీస్ నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, సిప్లా, ఎన్‌టీపీసీ లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. రంగాల వారీగా చూస్తే ఆటో, ఐటీ, మెటల్, మీడియా, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగాయి.

# యూజర్లకు బీఎస్ఎన్ఎల్ హెూలీ ధమాకా ఆఫర్ ఈ ప్లాన్స్ వ్యాలిడిటీని పెంచిన ప్రభుత్వ టెలికాం సంస్థ




ప్రముఖ ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు 9కోట్లకుపైగా మొబైల్ యూజర్లు ఉన్నారు. వినియోగదారులందరికీ కోసం బీఎస్ఎన్ఎల్ హెూలీ ధమాకా ఆఫర్‌ని ప్రకటించింది. ఈ ఆఫర్ కింద భారీగా రీచార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచింది. ఇది వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరం చేకూరనున్నది. ఈ ఆఫర్‌ను కంపెనీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. మార్చి నెలలో యూజర్ల కోసం మరింత ఆకర్షణీయమైన ఆఫర్‌లను తీసుకురావాలని బీఎస్ఎన్ఎల్ యోచిస్తున్నది. పండుగ సీజన్‌లో వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించనున్నది. ఇటీవల బీఎస్ఎన్ఎల్ సరసమైన రీచార్జ్ ప్లాన్ ద్వారా ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి సవాల్ విసురుతున్నది.

### హెూలీ ధమాకా ఆఫర్..

బీఎస్ఎన్ఎల్ హెూలీ సందర్భంగా యూజర్లకు రీచార్జ్ ప్లాన్స్ వాలిడిటీని పెంచింది. బీఎస్ఎన్ఎల్ రూ.2399 ప్రీపెయిడ్ ప్లాన్‌కు 30 రోజుల అదనంగా వ్యాలిడిటీని పెంచింది. గతంలో ఈ ప్లాన్ చెల్లుబాటు 395 రోజులు ఉండగా.. ప్రస్తుతం 425 రోజులకు పెంచింది. ఈ ప్లాన్‌లో భారత్ అంతటా అపరిమిత కాలింగ్ సౌకర్యం అందించనున్నది. అలాగే, ఢిల్లీ, ముంబయిలోని ఎంటీఎన్ఎల్ నెట్‌వర్క్‌లో కూడా ఉచిత కాలింగ్ అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు ప్రతిరోజూ 2జీబీ హై స్పీడ్ డేటా, వంద ఉచిత ఎస్ఎంఎస్‌లను పొందవచ్చు. ఇది మొత్తం ప్లాన్ వ్యవధిలో మొత్తం 850 జీబీ డేటా అందుతుంది. దాంతో పాటు బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ బీటీవీ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌తో కొన్ని ఓటీటీ యాప్‌ల యాక్సెస్ సైతం లభించనున్నది. బీఎస్ఎన్ఎల్ సరసమైన ప్లాన్లను అందించడమే కాకుండా దాని నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను కూడా బలోపేతం చేస్తోంది. 2025 ప్రథమార్థంలో భారతదేశం అంతటా ఒక లక్ష కొత్త 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేయాలని కంపెనీ యోచిస్తోంది. గత సంవత్సరం బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా 65వేల కంటే ఎక్కువ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేసింది. మిగతా టవర్లు రాబోయే నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. దాంతో వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ కనెక్టివిటీని అందించనున్నాయి. బీఎస్ఎన్ఎల్ ఈ కొత్త ప్లాన్స్, నెట్‌వర్క్ విస్తరణ ప్రస్తుత కస్టమర్లకు ప్రయోజనకరంగా ఉండడంతో పోటీ యుగంలో ప్రైవేట్ టెలికాం కంపెనీలకు పెద్ద ఇబ్బందికరంగా మారాయి. ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ సేవలను మెరుగుపరిచేందుకు వినియోగదారులకు తక్కువ ధరకే.. అధిక నాణ్యత గల టెలికాం సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొంది.

# సిప్‌లకు తగ్గుతున్న ఆదరణ

**ఫిబ్రవరిలో 26వేల కోట్లకే పరిమితం..**




ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లోకి పెట్టుబడులు గత నెల ఫిబ్రవరిలో తగ్గుముఖం పట్టాయి. గతంతో పోల్చితే 26 శాతం పడిపోయి రూ.29,303 కోట్లకే పరిమితమయ్యాయి. అంతకుముందు నెల జనవరిలో రూ.39,688 కోట్లుగా, డిసెంబర్‌లో రూ.41,156 కోట్లుగా ఉండటం గమనార్హం. స్టాక్ మార్కెట్ ఒడుదొడుకుల నడుమ స్మాల్, మిడ్‌క్యాప్ స్కీముల్లో పెట్టుబడులు క్రమేణా క్షీణిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు చెప్తున్నారు. ఫిబ్రవరిలో స్మాల్‌క్యాప్‌లోకి ఇన్వెస్ట్‌మెంట్లు రూ.3,406 కోట్లుగా, మిడ్‌క్యాప్‌లోకి రూ.3,722 కోట్లుగా ఉన్నాయి. జనవరిలో ఇవి వరుసగా రూ.2,866 కోట్లు, రూ.3,063 కోట్లుగా ఉన్నాయి. ఇక సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)లోకి గత నెల వచ్చిన పెట్టుబడుల విలువ రూ.25,999 కోట్లుగా ఉన్నది. అయితే ఇది మూడు నెలల కనిష్ఠం. జనవరిలో రూ.26,400 కోట్లు, డిసెంబర్‌లో రూ.26,459 కోట్లుగా ఉన్నాయి. కాగా, థీమ్యాటిక్ ఫండ్స్‌లోకి రూ.5,711 కోట్లు, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌ల్లోకి రూ.5,104 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈక్విటీలు కాకుండా గోల్డ్ ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)ల్లోకి ఫిబ్రవరిలో రూ.1,980 కోట్ల పెట్టుబడులు రాగా, జనవరిలో ఇవి రూ.3,751 కోట్లుగా ఉండటం గమనార్హం. డెట్ మ్యూచువల్ ఫండ్స్ నుంచి మాత్రం ఫిబ్రవరిలో రూ.6,525 కోట్లు తరలిపోయాయి.

# కోరమాండల్ చేతికి ఎన్‌ఏసీఎల్

Coromandel

ప్రముఖ ఎరువుల తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్.. హైదరాబాద్‌కు చెందిన ఎన్‌ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను హస్తగతం చేసుకోబోతున్నది. రూ.820 కోట్లతో 53 శాతం వాటాను కొనుగోలు చేసిన సంస్థ..మరో 26 శాతం అదనపు వాటాను ఒపెన్ ఆఫర్ ద్వారా కొనుగోలు చేయడానికి సిద్ధమైంది. ఈ విషయాన్ని సంస్థ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. 53.13 శాతం వాటాకు సమానమైన 10,68,96,146 ఈక్విటీ షేర్లను కొనుగోలు చేయడానికి కంపెనీ బోర్డు అనుమతినిచ్చింది. ఇందుకు సంబంధించి కోరమాండల్ ఇంటర్నేషనల్, ఎన్‌ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కే లక్ష్మి రాజు(ప్రమోటర్), బ్రైట్ టౌన్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజర్ ప్రైవేట్ లిమిటెడ్‌లు వాటా కొనుగోలు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కొనుగోలు ఒప్పందం వచ్చే కొన్ని నెలల్లో ముగియనున్నదని కోరమాండల్ వర్గాలు వెల్లడించాయి.

# మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా

**మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా**
**3 శాతం వరకు విక్రయించే యోచనలో కేంద్రం**
**రెండేండ్లలో 10 శాతం సేల్ లక్ష్యం**




ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లో మరింత వాటాలను అమ్మేందుకు మోదీ సర్కారు సిద్ధమవుతున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో మార్కెట్ పరిస్థితులనుబట్టి 2 నుంచి 3 శాతం వాటాలను విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. అంటే స్టాక్ మార్కెట్లు నష్టాల్లో నడిస్తే తక్కువగా, లాభాల్లో పరుగులు పెడితే ఎక్కువగా ఎల్ఐసీ నుంచి ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణలు ఉంటాయన్నమాట.

### 2027కల్లా 10 శాతం..

రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి పెద్దమొత్తంలో కాకుండా కొద్దికొద్దిగానైనా ఎక్కువసార్లు వాటాలను అమ్మకానికి పెట్టి వీలున్నంత గరిష్ఠంగా సొమ్ము చేసుకోవాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నది. ఇక 2027 మే 16కల్లా ఎల్ఐసీలో 10 శాతం వాటాను ఎట్టి పరిస్థితుల్లోనైనా అమ్మేయాలని కేంద్రం భావిస్తున్నది. స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ మినిమం పబ్లిక్ షేర్‌హెూల్డింగ్ నిబంధనల్ని అందుకోవాలంటే ఇది తప్పనిసరి. 2022 మే నెలలో ఎల్ఐసీలో 3.5 శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా కేంద్రం అమ్మేసిన విషయం తెలిసిందే. తద్వారా రూ.21,000 కోట్లను ఖజానాకు తరలించగా, దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఎల్ఐసీ అడుగు పెట్టింది. అయితే మినిమం పబ్లిక్ షేర్‌హెూల్డింగ్ రూల్స్‌ను కంపెనీ పాటించలేపోతున్నది. ఈ నేపథ్యంలోనే మూడేండ్ల గడువు లభించింది. ఇది 2027 మే 16తో ముగియనున్నది. ఈలోపు ఎల్ఐసీలో 10 శాతం ప్రభుత్వ వాటాలను అమ్మాలని చూస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏప్రిల్‌తో మొదలయ్యే ఏడాదిలో 3 శాతం మేర వాటాలను విక్రయించాలని చూస్తున్నారు.

### మరికొన్నింటిలో..

వచ్చే మూడేండ్లకుపైగా కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రణాళికలో భాగంగా ఎల్ఐసీతోపాటు పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లోనూ వాటాలను అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఆయా కంపెనీల జాబితాను కూడా సిద్ధంగా ఉంచినట్టు చెప్తున్నారు. ఈ క్రమంలోనే ఇందుకోసం మర్చంట్ బ్యాంకర్లు, లీగల్ అడ్వైజర్ల సహాయార్థం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) దరఖాస్తులను ఆహ్వానించింది.

### నష్టాల్లో ఎల్ఐసీ షేర్లు

గడిచిన ఏడాదికిపైగా కాలంలో ఎల్ఐసీ షేర్ విలువ 23.29 శాతం క్షీణించడం గమనార్హం. గత ఆరు నెలల్నే తీసుకుంటే 26.66 శాతం పతనం కనిపిస్తున్నది. ఈ నెల రోజుల్లోనే 3.37 శాతం పడిపోయింది. దీంతో ఎల్ఐసీ షేర్లలో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు నష్టాలే మిగులుతున్నట్టవుతున్నది. నిజానికి దేశంలోనే అతిపెద్ద సంస్థాగత మదుపరి ఎల్ఐసీ. వందలాది కంపెనీల్లో ఎల్ఐసీకి వాటాలున్నాయి. అయితే స్టాక్ మార్కెట్లు గతకొద్ది నెలలుగా నేలచూపుల్నే చూస్తుండటంతో ఈ వాటాలు కాస్తా ఆవిరైపోతున్నాయి. భారీ ఎత్తునే నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తున్నది. దాంతో స్టాక్ మార్కెట్ల వల్ల అటు బయటి కంపెనీల్లో పెట్టుబడులు, ఇటు సొంతంగా షేర్లు దిగజారిపోతుండటం.. ఎల్ఐసీ పాలసీదారులనూ కలవరపెడుతున్నదిప్పుడు.

# అమెరికాతో అంటకాగొద్దు

**కేంద్ర ప్రభుత్వ వైఖరి దేశానికి నష్టమే**
**ట్రంప్ ఒత్తిళ్లకు మోదీ తలొగ్గడం దురదృష్టకరం**
**అగ్రరాజ్యం స్వార్థ ప్రయోజనాలను గుర్తించాలి**
**ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు డీ పాపారావు**



ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఇప్పుడు అమెరికా భయం పట్టుకుంది. ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలకు దిగుతుండటమే ఇందుకు కారణం. ఇరుగుపొరుగు దేశాలకు ఇప్పటికే సుంకాల సెగను తగిలించిన ట్రంప్.. వచ్చే నెల నుంచి భారత్‌కూ అది తప్పదని ప్రకటించేశారు. ఇక మన పొరుగు దేశం చైనాతో అమెరికా ఎప్పుడూ కాలు దువ్వుతూనే ఉంటుంది. ఇందుకు అనేక సమీకరణాలున్నాయి. ఈ విషయంలో ట్రంప్ రెండాకులు ఎక్కువే చదువుకున్నారు. అందుకే తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడైనా లేక మలిసారి అధ్యక్షుడిగా ఎన్నికై వచ్చినా చైనాపై గుడ్లురిమే చూస్తున్నారు. కానీ ఇక్కడ నొక్కిమరీ చెప్పుకోవాల్సిందేమిటంటే.. అమెరికా, ముఖ్యంగా ట్రంప్ నాకు ప్రాణమిత్రుడంటూ ప్రధాని నరేంద్ర మోదీ తిరుగుతున్నా.. భారత్‌పై సుంకాల సమరానికి తెర లేవడమే. ఇదే అంశంపై ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు డీ పాపారావు 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

### ఇదీ సంగతి..

అన్ని దేశాలను చూసినట్టుగానే ట్రంప్ భారత్‌నూ చూస్తున్నారు. కానీ ఇది అర్థం కాని మన పాలకులు ట్రంప్ సేవలో తరించిపోతున్నారు. ఆయన అడుగులకు మడుగులొత్తుతూ వంగివంగి దండాలు పెట్టడమే కాదు.. సాష్టాంగపడిపోతుండటం నిజంగా దురదృష్టకరం. అమెరికా-భారత్ రాజకీయాల్లో భావసారుప్యత కలిగిన రిపబ్లికన్ పార్టీ, బీజేపీలకు పెద్దలుగా ఉన్న ట్రంప్, మోదీలు.. అంతర్జాతీయ వేదికలపై చెట్టాపట్టాలేసుకుని తిరిగినా భారత్‌ను ఓ అవసరంగా అగ్రరాజ్యం చూస్తున్నదే తప్ప మరొకటి కాదు. ప్రధానంగా అన్నింటా తమ ఆధిపత్యానికి అడ్డుగా వస్తున్న చైనాను దెబ్బతీయాలంటే ప్రత్యామ్నాయం భారతేనని అమెరికాకు బాగా తెలుసు. అయితే చైనాతో మనకున్న (బీజేపీ భావజాలం) విభేదాల దృష్ట్యా అమెరికాను గుడ్డిగా అనుసరిస్తుండటమే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తప్పు అని చెప్పక తప్పదు. చైనాపై అమెరికాకున్న కసి తీరితే.. అప్పుడు భారతే టార్గెట్ అన్నది మరువద్దు. నిజానికి ట్రంప్ తమ దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారుగానీ భారత్‌కు ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా చేస్తున్న మేలేమీ లేదు. మొదట్నుంచీ ట్రంప్ వైఖరి 'మీ ఇంటికొస్తే ఏం ఇస్తారు.. మా ఇంటికొస్తే ఏం తెస్తారు' అన్నట్టుగానే ఉంటున్నది. తాను చెప్పదల్చుకున్నది ట్రంప్ సూటిగా చెప్తున్నా.. చైనాపై అమెరికా సుంకాలు పెంచితే ఏర్పడే వాణిజ్య యుద్ధం మనకు కలిసొస్తుందేమోనన్న భ్రమలో భారత్ ఉండటం చాలా విచారకరమే. ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ ఫార్మా రంగానికి ఎదురుదెబ్బే. ఇక్కడి నుంచి ఎగుమతి అవుతున్న జనరిక్ ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. అయినప్పటికీ మా దేశంలోకి వచ్చే ఫార్మా దిగుమతులపై సుంకాలు పెంచుతామని ట్రంప్ చెప్పడం.. దానికి బెంబేలెత్తిపోయి అమెరికా నుంచి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తులపై సుంకాలను తగ్గించడం, మరికొన్నింటినీ పరిశీలిస్తుండటం మోదీ సర్కారు అపరిపక్వతకు నిదర్శనం. పైగా ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి అవసరం లేకున్నా, నష్టమని తెలిసినా.. అమెరికా నుంచి రక్షణ, చమురు దిగుమతుల్ని చేసుకోవాలనుకోవడం భారత ఆర్థిక వ్యవస్థకే ముప్పు. రష్యా, అరబ్ దేశాలతో పోల్చితే అమెరికాలోని శిలాజ ఇంధనం ఖరీదెక్కువ. అయితే 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలని అమెరికా-భారత్ భావిస్తున్న నేపథ్యంలో మనపై ఈ భారం తప్పేట్టు లేదు. మన దగ్గర్నుంచి ఏం కొంటామన్నది చెప్పని ట్రంప్ సర్కారు.. మా దగ్గర్నుంచి మాత్రం ఇంత కొనాలని భారత్‌ను ఆదేశిస్తుండటం అమెరికా ఆధిపత్య ధోరణికి నిలువుటద్దమే.

### అన్నింటా వైఫల్యం

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అమలు, పాత పెద్ద నోట్ల రద్దు నిర్ణయం, కరోనాను ఎదుర్కోవడం, ద్రవ్యోల్బణం అదుపు, నిరుద్యోగం ఇలా చెప్పుకుంటూపోతే గడిచిన దాదాపు పదకొండేండ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అన్నింటా విఫలమైందనే చెప్పవచ్చు. చివరకు 'మేక్ ఇన్ ఇండియా' అంటూ తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రకటించిన పీఎల్ఐ స్కీమ్ కూడా దాదాపు ఉత్తదే అని తేలిపోయింది. ఇప్పుడు ట్రంప్ టారిఫ్‌లను పెంచితే భారత్‌లో తయారై అమెరికాకు ఎగుమతి అవుతున్నవన్నీ ఒక్కసారిగా పిరమైపోతాయి. ముఖ్యంగా దేశంలో తయారవుతున్న స్మార్ట్‌ఫోన్లకు అమెరికాలో ధరలు పెరిగి గిరాకీ తగ్గిపోతుంది. ఇదే జరిగితే ఇక్కడున్న యాపిల్ (ఐఫోన్) తదితర సంస్థలన్నీ వెనక్కిపోవడం ఖాయమే. అల్యూమినియం, ఉక్కు మరికొన్నింటిపైనా సుంకాల భారం తప్పడం లేదు. కాబట్టి స్పష్టంగా చెప్పాలంటే ట్రంప్ టారిఫ్‌లతో భారత్‌కే ఎక్కువ నష్టం. అమెరికా నిర్ణయాలకు చైనా గట్టిగా స్పందిస్తుండటంతో దానికొచ్చే నష్టమేమీ లేదు. ఎటొచ్చి అటు అమెరికాకు, ఇటు చైనాకు దగ్గర కాలేక రెంటికీ చెడ్డ రేవడిలా మిగిలేది భారతే. ఈ ట్రేడ్ వార్‌తో చైనా నుంచి పరిశ్రమలు భారత్‌కు వచ్చినా.. అవే సుంకాలు ఇక్కడా ఉన్నందున కార్పొరేట్లు ఆఖరుకు అమెరికాకే వెళ్లిపోయే వీలున్నది. అయితే వాణిజ్యం విషయంలో కలిసి నడుద్దామంటూ ముందుకొచ్చిన చైనాతో భారత్ జట్టు కడితే లాభదాయకమనే చెప్పవచ్చు. సుంకాల సెగను తప్పించేందుకు ఆగమేఘాలపై అమెరికాకు వెళ్లిన మన వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో ఒనగూరిందేమీ లేదు మరి. మొత్తానికి ట్రంప్ దృతరాష్ట్ర కౌగిలి నుంచి మోదీ బయటపడితేనే భారత్‌కు భవిష్యత్తు. దేశ ప్రయోజనాలను ఫణంగా పట్టైనా, పార్టీ ప్రయోజనాలను చూసుకుంటే మాత్రం అంతకన్నా ఘోర తప్పిదం మరొకటి ఉండదు.

### జీటీఆర్ఐదీ ఇదే మాట..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు మోదీ సర్కారు అనవసరంగా భయపడిపోతున్నదని అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ సంస్థ గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) అభిప్రాయపడుతున్నది. ట్రంప్ టారిఫ్‌లకు బెంబేలెత్తిపోయి చర్చలు జరుపాల్సిన పనిలేదని జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాత్సవ అంటున్నారు. చైనా, కెనడా, యూరోపియన్ యూనియన్ దేశాలు స్పందిస్తున్నట్టుగానే ట్రంప్ సుంకాల విషయంలో భారత్ వైఖరి ఉండాలని సూచించారు. అమెరికా మోటర్‌సైకిళ్లు తదితరాలపై సుంకాలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జీటీఆర్ఐ వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. అమెరికా ప్రయోజనాలు ఎక్కువగా ఉండేలా ట్రంప్ చేస్తున్న ఒత్తిళ్లకు భారత ప్రభుత్వం తలొగ్గితే నష్టమేనంటున్న ఆయన.. తప్పుడు గణాంకాలు, సమాచారంతో ట్రంప్ సర్కారు లేనిపోని విమర్శలకు దిగుతున్నదని మండిపడ్డారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమెరికా డిమాండ్లను ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుండటం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు తావిస్తున్నది.

# ఇండస్‌ఇండ్ లెక్కల్లో 2,100 కోట్లు తేడా




**డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో బయటపడ్డ వైనం**
**ఒక్కరోజే 27 శాతానికిపైగా పడిపోయిన బ్యాంక్ షేర్ విలువ**

దేశంలోని టాప్-5 ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లెక్కల్లో ఏకంగా రూ.2,100 కోట్ల తేడా బయటపడింది. గత ఏడాది డిసెంబర్ నాటికున్న బ్యాంక్ నికర విలువలో ఇది దాదాపు 2.35 శాతానికి సమానం కావడం గమనార్హం. కాగా, డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో ఈ వ్యత్యాసాన్ని బ్యాంక్ గుర్తించింది. నిరుడు సెప్టెంబర్, అక్టోబర్ అకౌంటింగ్‌లో తప్పుల్ని కనుగొన్నామని, గత వారమే ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కు ప్రాథమికంగా తెలియపర్చామని బ్యాంక్ సీఈవో, ఎండీ సుమంత్ కత్‌పాలియా తాజాగా తెలిపారు. అయితే బ్యాంక్ లాభాలు, మూలధనం దృష్ట్యా సదరు రూ.2,100 కోట్లను సర్దుబాటు చేసుకునే సామర్థ్యం తమకున్నదని చెప్పినా.. స్టాక్ మార్కెట్లలో మదుపరుల భయాలను అడ్డుకోలేకపోయారు. మంగళవారం ట్రేడింగ్‌లో అటు బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్‌ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్‌ఈ)ల్లో 27 శాతానికిపైగా ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్ విలువ దిగజారింది. బీఎస్‌ఈలో 27.17 శాతం కోల్పోయి రూ.655.95 వద్ద ముగియగా, ఒకానొక దశలో 52 వారాల కనిష్ఠాన్ని తాకుతూ రూ.649కి పతనమైంది. ఎన్ఎస్‌ఈలోనూ 27.06 శాతం నష్టపోయి రూ.656.80 వద్ద నిలిచింది. నిజానికి సోమవారమే ఈ సమాచారం స్టాక్ ఎక్స్చేంజీలకు తెలియపర్చగా.. లెక్కల్లో అసలు తేడా ఎంతన్నది వచ్చే నెల్లోగానీ తెలియకుండా ఉన్నది. ఓ బయటి ఏజెన్సీతో బ్యాంక్ విచారణ జరిపిస్తున్నది. ఆ నివేదిక వస్తేగానీ అకౌంటింగ్‌లో కచ్చితమైన వ్యత్యాసం వెలుగుచూడదు.

### అసలేం జరిగింది..

గడిచిన ఫారెక్స్ లావాదేవీలకు సంబంధించి హెడ్జింగ్ ఖర్చుల్ని బ్యాంక్ తక్కువగా అంచనా వేసినట్టు ఓ అంతర్గత సమీక్షలో తేలింది. దీనివల్ల రూ.2,100 కోట్ల వరకు లెక్కల్లో వ్యత్యాసం వచ్చింది. దీన్ని చక్కదిద్దేంత మూలధనం ఉందని చెప్పినా ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు తెగబడ్డారు. బ్యాంకులో పాలనాపరమైన లోపాలున్నాయన్న ఆందోళనలు మదుపరుల్లో నెలకొన్నాయి. గత వారం బ్యాంక్ సీఈవో, ఎండీ కత్‌పాలియా పదవీకాలాన్ని మూడేండ్లకు పెంచుతూ ఇండస్‌ఇండ్ బ్యాంక్ బోర్డు ప్రతిపాదించినా, ఆర్బీఐ మాత్రం ఏడాదికే అనుమతిచ్చింది. దీంతో సోమవారం బ్యాంక్ షేర్ 4 శాతం వరకు నష్టపోయింది. ఈ క్రమంలో మంగళవారం ఏడాది కనిష్ఠానికి క్షీణించింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com